# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి

శుక్రవారం | 15 | మార్చి | 2024 పేజీలు: 10


## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

శ్రీ బసవలింగేశ్వర స్వామిని దర్శించుకున్నా ఎమ్మెల్యే

ఘనంగా శతఘటాభిషేకం

10



# ప్రతి పేదవాడి ఇంటి కలను సాకారం చేస్తాం

రాష్ట్రంలో నీతివంతమైన పాలన అందిస్తాం

హుజూర్ నగర్ అభివృద్ధి ఉత్తమ్ ధ్యేయం

మేము పాలకులం కాదు సేవకులం

74.80 కోట్లతో 2160 సింగిల్ బెడ్ రూం ప్లాట్స్ పునరుద్ధరణ

సింగిల్ బెడ్ రూం ప్లాట్స్ పునరుద్ధరణ పనుల శంఖుస్థాపన పైలాన్ ప్రారంభించిన తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.



హుజూర్ నగర్ మార్చి 14(ప్రజా జ్యోతి): నియోజకవర్గంలో ప్రతి పేదవాడి ఇంటికలను సాకారం చేస్తామని రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని రామస్వామి గట్టునందు 74.80 కోట్లతో 2160 సింగిల్ బెడ్ రూం ప్లాట్స్ పునరుద్దరణ పనులకు తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రెండు వేల ఒక వంద అరవై ఇళ్లను 73కోట్లతో పునరుద్దరణ పనులు చేపడుతున్నాం. వాటిని పూర్తి చేసి హుజురనగర్‌లో ..మిగతా 2లో



## ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులది కీలక పాత్ర

నోడల్ అధికారులందరూ వారికి కేటాయించిన అంశాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలి

ట్రాన్స్పోర్ట్ లో భాగంగా అవసరమైన వాహనాల ఏర్పాటు, అంతర్రాష్ట్ర సరిహద్దులలో, జిల్లా సరిహద్దు చెక్ పోస్టులలో సిబ్బందిని ఏర్పాటు చేయాలి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హరిచందన

2

## మార్చిలోనే భానుడు ప్రతాపం

ఎల్ నినో ప్రభావంతో పెరగనున్న ఎండతీవత్ర

దంచికొడుతున్న ఎండలు

ఉదయం 9గంటలకే ఎండవేడిమి

మధ్యాహ్నం ఖాళీగా దర్శనమిస్తున్న రహదారులు

మూడు నెలలు వడగాల్పులు వీచే అవకాశం

2




## బిజెపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

10



బిఆరెస్‌కు కాంగ్రెస్ జిరాక్స్ కాపీ

మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్




# మార్చిలోనే భానుడు ప్రతాపం

**ఎల్ నినో ప్రభావంతో పెరగనున్న ఎండతీవ్రత**
**దంచికొడుతున్న ఎండలు**
**ఉదయం 9గంటలకే ఎండవేడిమి**
**మధ్యాహ్నం ఖాళీగా దర్శనమిస్తున్న రహదారులు**
**మూడు నెలలు వడగాల్పులు వీచే అవకాశం**

నిడమనూరు,మార్చి14(ప్రజాజ్యోతి):మార్చిలోనే భానుడు తన ప్రతాపాన్ని చూయిస్తున్నాడు.. ఏప్రిల్, మే నెలలో పెరగాల్సిన ఎండ తీవ్రత ఈసారి మార్చి ఆరంభం నుంచే మొదలైంది. ఎల్ నినో ప్రభావంతో ఈసారి ఎండలు ఎక్కువగా ఉంటాయని వాతావరణశాఖ వెల్లడించింది. ఎండలు దంచికొడుతుండడంతో జనాలు బయటకు రావడానికి జంకుతున్నారు. మార్చి, ఏప్రిల్, మే మూడు నెలలపాటు వడగాల్పులు వీస్తాయని వాతావరణ శాఖ సూచించింది. ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలుపడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఉదయం 11 గంటలు దాటిందంటే ఎండ వేడిమికి రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. మధ్యాహ్నం వేళలో బయటకు వెళ్లాలంటేనే జనాలు జంకుతున్నారు.

**ఎల్ నినో ప్రభావం..**

**ఎండల తీవ్రత ఎక్కువైంది. ఈ ఏడాది ఉష్ణోగ్రత**

మార్చిలోనే గరిష్టానికి చేరుకుంటున్నది. గత ఏడాదితో పోలిస్తే ఈసారి సగటున 3నుంచి4 డిగ్రీల ఉష్ణోగ్రత పెరిగే అవకాశం ఉంది. రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం కారణంగా ఈ ఏడాది కూడా ఎండతీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నది. వడగాల్పులు వీచే అవకాశం ఉందని ప్రజలు అవసరమైతేనే బయటకు రావా లని సూచిస్తున్నారు. వడదెబ్బ తగిలే అవకాశంఎక్కువగా ఉందని ఇండ్లలోనే ఉండాలని హెచ్చరిస్తున్నది. గత ఏడాది జూలై నుంచి ఎల్ నినో ప్రభావం కొనసాగుతున్నది. వర్షాలు తక్కువగా కురి యడం, సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు కావడం ఎండ తీవ్రత పెరిగేందుకు కారణాలుగా చెప్ప వచ్చు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇప్పటికే ఎల్లో జోన్ లో ఉండగా ఆరంజ్ జోన్ కు చేరువలో ఉన్నాయి. అయితేరానున్న రెండుమూడు రోజుల్లో మరో 2 నుంచి 3డిగ్రీల ఉష్ణోగ్ర తలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతున్నది. చిన్న పిల్లలు, వృద్ధులను అవసరమైతే తప్పా అనవసరంగా ఊర్లకు ,బయటకు పంపొద్దని అధికారులు, వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఒక వేళ బయటకు వెళ్లిన నీళ్లబాటిల్ వెంట తీసుకెళ్లాలని, తరుచూ నీళ్లు తాగాలని చెబుతున్నారు. ఇంట్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచుకోవడం మంచిదని, పండ్ల రసాలు ఇంట్లోనే తయారు చేసుకోవడం ఆరోగ్యానికి మేలు అని సూచించారు.

**శీతలపానీయాల వైపు పరుగులు..**

పేదోడి ఫ్రిజ్ కు గిరాకీ పెరిగింది. చల్లనీ నీళ్లు తాగి ఎండలనుంచి కొంతైనా ఉపశమనం పొందుదామని తాగునీటి కుండలను కొనుగోలు చేస్తున్నారు. దీంతోపాటు ఎండల తీవ్రతకు జనాలు సేదతీరేందుకు వివిధ మార్గాలను వెతుక్కుంటున్నారు. ముఖ్యంగా శీతల పానీయాలు తాగేందుకు జ్యూస్ సెంటర్లు, చల్లదనం కోసం పార్కులను ఆశ్రయిస్తున్నారు. వీటితోపాటు ఐస్ క్రీం పార్లర్లు, చెరుకు రసం, మజ్జిక, నిమ్మరసం దుకాణాలకు గిరాకీ బాగా పెరిగింది. దాదాపు రాష్ట్రమంతా ఇదే పరిస్థితి నెలకొనే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఎకదారిపొడవునా రహదారుల వెంట నిమ్మరసం బండ్లు, చెరుకురసం బండ్లు వెలిశాయి.

# ప్రతి పేదవాడి ఇంటి కలను సాకారం చేస్తాం



మొదటి పేజీ తరువాయి...

పేదవారు అయినా ప్రతి ఒక్కరికి ఇల్లు ఇచ్చి వారి కలలు మేము నిజం చేస్తామని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ కావాలనే నియోజకవర్గంలోని ఇండ్లను పూర్తి కాకుండా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు కాగానే ఉచిత బస్, 500గ్యాస్,200యూనిట్ కరెంట్ ఉచితం ఇచ్చి వందరోజులలో అద్భుత పాలన అందిస్తున్నాం. ప్రతీ నియోజకవర్గస్థాయిలో ప్రతీ సంవత్సరంలో 3500 ఇంటి నిర్మాణానికి 5లక్షలు ఇస్తాము. రేషన్ కార్డులు లేకున్నా ప్రభుత్వ పథకాలు అందుతాయి. హుజూర్ నగర్ లో నీతివంతమైన పాలన అందిస్తాం. ఎవ్వరైనా అక్రమాలకు పాల్పడితే ఊరుకునేది లేదని నియోజకవర్గంలో ప్రతి లిఫ్ట్ ను నేనే తెచ్చానని అన్నారు. అన్నీ లిఫ్ట్ లు పనిచేసేలా చూసి నీరు అందేలా చూస్తాను విద్యా విషయంలో హుజూర్ నగర్ లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయబోతున్నాం. వైద్యం అందుబాటులో ఉండడం కొరకు పీహెచ్సీ లను లను అప్గ్రేడ్ చేస్తున్నాం అని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ఇళ్ళ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేశాలా చూస్తాను. నియోజకవర్గం మొత్తం అభివృద్ధి చెందేలా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తున్నది.

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మేము



పాలకులం కాదు సేవకులం.కాంగ్రెస్ పార్టీ వొచ్చిన 4 రోజుల్లోనే 73 కోట్లు మొదటగా మీ హుజుర్నగర్ కే కేటాయించటం జరిగిందన్నారు. తెలంగాణా ధనిక రాష్ట్రాన్ని , అప్పుల రాష్ట్రం చేసినా ఘనత మాజీ సీఎం కేసీఆర్ కె దక్కుతుందన్నారు. అప్పులు ఉన్నా రాష్ట్రాన్ని అందరం కలసి బయటకి తెచ్చేలా ఎంతో కృషి చేస్తున్నాం. తెలంగాణా రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గస్థాయిలో సంవత్సరానికి 3500ఇల్లు మంజూరు చేయడం జరుగుతోందని గత ప్రభుత్వము 1. లక్షలు 12వేల ఇల్లు మాత్రమే ఇచ్చరు ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తరువాత రాష్ట్రము అభివృద్ధి లో నడుస్తుందని గతంలో టీఎస్పీఎస్సీ అంటె అందరికి తెలుసు పేపర్ లీకులుఅని. గత ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్నారు. 2008డీఎస్సీ ఉద్యోగం లను త్వరలో ఉద్యోగంలో కి తీసుకోబోతున్నది. మంచి పరిపాలన అందించడం మే మా ధ్యేయం.వర్షాలు లేకపోవడంతో నీటి కొరత వొచ్చింది.కాళేశ్వరం లో చేసినా తప్పుడు విధానాలవల్ల నేడు నీరు ఉండికూడా వాడుకోలేకపో తున్నాం . 60రోజుల పసిపాప లాంటి పాలనపై ఆరోపణలు చేస్తున్నారు . బిఆర్ఎస్ చేసినా తప్పుడు ప్రచారాలను ప్రజలు గమనించాలి.గత పాలకుల శాపాలు ఇప్పుడు ఉపేక్షించేది లేదు.అప్పుల్లో ఉన్నా రాష్ట్రాన్ని, బయట పడేసే సరిదిదటమే పనిలో పెట్టుకున్నాం. భద్రాద్రి, యాదాద్రి పేరుతో దోచుకోవడానికి ప్రచారం లో బాగ వాడుకున్నారు.ధరణి లో ఎలా ల్యాండ్ మాయ చేశారో త్వరలో ప్రజల ముందుకు తీసుకొని వస్తాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటరావు జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే,ఆర్డీవో శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న,మున్సిపల్ చైర్ పర్సన్ గేల్లీ అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, ఎమ్మార్వో నాగార్జున రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, పిఎసిసి చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, నాయకులు తన్నీరు మల్లికార్జునరావు ఐ ఎన్ టి యు సి నాయకులు ఎరగాని నాగన్న గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు ఇరిగేషన్ సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులది కీలక పాత్ర

**నోడల్ అధికారులందరూ వారికి కేటాయించిన అంశాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలి**
**ట్రాన్స్పోర్ట్ లో భాగంగా అవసరమైన వాహనాల ఏర్పాటు, అంతర్రాష్ట్ర సరిహద్దులలో, జిల్లా సరిహద్దు చెక్ పోస్టులలో సిబ్బంది ని ఏర్పాటు చేయాలి**
**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన**



నల్లగొండ మార్చి 14(ప్రజాజ్యోతి): ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులది కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకై నియమించిన నోడల్ అధికారులతో గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. నోడల్ అధికారులందరూ వారికి కేటాయించిన అంశాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పార్లమెంటు ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలని ఆమె కోరారు. అన్ని విషయాలపై నోడల్ టీములకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని శిక్షణ నోడల్ అధికారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ ను ఆదేశించారు. మొదటి ర్యాండమైజేషన్ తర్వాత పిఒ, ఏపీఓలకు సైతం శిక్షణ ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సామాగ్రికి సంబంధించి ఎప్పటికప్పుడు రాష్ట్ర స్థాయి నోడల్ అధికారులతో సంప్రదింపులు చేస్తూ ఎన్నికల సామాగ్రిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఎన్నికల మెటీరియల్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి, డిపిఒ మురళిని ఆదేశించారు. ట్రాన్స్పోర్ట్ లో భాగంగా అవసరమైన వాహనాల ఏర్పాటు, అంతర్రాష్ట్ర సరిహద్దులలో, జిల్లా సరిహద్దు చెక్ పోస్టులలో సిబ్బంది ని ఏర్పాటు చేయాలని, ఇందులో పోలీస్, ఆర్టీవో, ఆర్టీసీ, ఎక్సైజ్ ఉద్యోగులను నియమించాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన అన్ని రకాల యాప్ లతో పాటు, ఎంసీఎంసీ, సి- విజిల్ పై కంప్యూటరైజేషన్ ఆన్లైన్ శిక్షణ ఇవ్వాలని కంప్యూటరైజేషన్ నోడల్ అధికారి, డిఐఓ గణపతి రావును ఆదేశించారు. పట్టణ స్థాయి నుండి గ్రామస్థాయి వరకు ఓటరు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని, ముఖ్యంగా వలస కూలీలు, దివ్యాంగులు, మహిళా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని, ప్రత్యేకించి హోం ఓటింగ్ పై సరైన అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాల్సిందిగా స్వీప్ నోడల్ అధికారి, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డిని ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికలకు అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, అంతర్ రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్ పోస్ట్ ల ఏర్పాటు, సెక్టోరల్ అధికారుల నియామకం, తదితర విషయాలపై దృష్టి సారించాలని అదనపు ఎస్పి రాములు నాయక్ తో కోరారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన వెంటనే ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 24



గంటలు, 42 గంటలు, 72 గంటల్లో తీసుకోవాల్సిన చర్యలపై తు.చ తప్పకుండా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు చేస్తూ ముందుకు సాగాలని ఎన్నికల ప్రవర్తన నియమావళి నోడల్ అధికారి, డిప్యూటీ సీఈవో ను ఆదేశించారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణ, పోస్టల్ బ్యాలెట్ వీటన్నిటి పై సంబంధిత నోడల్ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే మీడియా నిర్వహణ, పెయిడ్ న్యూస్ తనిఖీ చేయడం, ప్రకటనల ముందస్తు అనుమతి వంటి వాటిపై మీడియా నోడల్ అధికారి దృష్టి సారించాలన్నారు. కమ్యూనికేషన్ ప్లాన్ రూపొందించడం, ఓటరు జాబితా తయారు పై సంబంధిత నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల సందర్భంగా వచ్చే ఫిర్యాదులను వెంట వెంటనే పరిష్కరించడం, సి విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులకు తక్షణమే స్పందించి పరిష్కరించాలని డిఆర్ఓ రాజ్యలక్ష్మి ని ఆదేశించారు. అబ్జర్వర్లకు ఏర్పాటు చేసే లైసెన్ అధికారులు, దివ్యాంగుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసే వీల్ చైర్లు, డేటా, అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలు, పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాల ఏర్పాటు, పోలింగ్ సిబ్బందికి, అధికారులకు ఏర్పాటు చేసే సంక్షేమ కార్యక్రమాలపై ఆమె సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, అదనపు ఎస్పీ రాములు నాయక్, డి ఎఫ్ ఓ రాజశేఖర్, డిఆర్ఓ రాజ్యలక్ష్మి ,నోడల్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# రేషన్ కార్డు లేనివారికి ప్రభుత్వ పథకాలు వర్తించేది ఎలా..?

పెన్ పహాడ్ మండలం మార్చి 14 (ప్రజా జ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో రేషన్ కార్డు లేనివారికి ప్రభుత్వ పథకాలు వర్తించేది ఎలా దరఖాస్తు చేసుకునేందుకు వెబ్సైట్ పనిచేయకపోవడంతో వారికి దారి కరువైంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్కొక్కటిగా అమలు చేస్తుంది.దీనికి ప్రధానంగా రేషన్ కార్డును ప్రమాణికంగా తీసుకోవాలని నిర్ణయించింది ప్రజాపాలన దరఖాస్తులను ప్రభుత్వం వార్డులు గ్రామాల వారీగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి స్వీకరించింది. దూర ప్రాంతాల్లో వివిధ పనులు. ఉపాధి ప్రైవేటు ఉద్యోగాల కోసం వెళ్లినవారు దరఖాస్తులు చేసుకోలేకపోయారు. మరోవైపు కొత్తగా పెండ్లిళ్లు అయి అత్తారింటికి వచ్చే కోడళ్లకు ప్రత్యేకంగా వారి కుటుంబాలకు రేషన్ కార్డు తీసుకోవాలంటే సాధ్యపడటం లేదు.కొత్తగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్న వారికి సైతం



కార్యాలయాలకు వెళ్లి దరఖాస్తులు అందిస్తున్నారు. పెన్ పహాడ్ మండలానికి చెందిన ఓ యువతి రెండేళ్ల కిందట అదే మండలానికి చెందిన వ్యక్తిని వివాహం చేసుకుంది కొత్తగా తన పేరిట రేషన్ కార్డు రావాలంటే తల్లిదండ్రుల రేషన్ కార్డులో ఉన్న పేరును తొలగించుకొని అత్తారింటి వద్ద దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. దీంతో అప్పుడే పుట్టింటి కార్డులో పేరు తొలగించుకుంది కొత్తగా రేషన్ కార్డులు అందించలేదు. వీరు కూడా ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాలు అందుకోలేని పరిస్థితి నెలకొంది. గృహజ్యోతి పథకం కింద రేషన్ కార్డులు ఉన్నవారికి నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్తును ఉచితంగా అందిస్తున్నారు.ఈనెల మొదటివారం నుంచి జీరో బిల్లులు ఇస్తున్నారు. అర్హులైన వారు ఈ పథకం వర్తించకపోతే ఎంపీడీవో కార్యాలయాల్లో దరఖాస్తులు చేసుకోవాలని ఆదేశాలిచ్చింది. చాలామంది కార్డులు ప్రభుత్వం ఇవ్వకపోగా ఆమెకు ప్రస్తుతం ఏపథకం వర్తించని పరిస్థితి ఇలాంటి పరిస్థితి ఉమ్మడి జిల్లాలోనే వివాహాలైన కోడళ్లు సుమారు పదివేలకు పైగా ఉంటారని అధికారుల అంచనా ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు వారికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని వారు కోరుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపడుతున్న పథకాలకు అవకాశం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

**సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ**

పెన్ పహాడ్ మండలం మార్చి 14(ప్రజా జ్యోతి): మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో అదేపనిగా కొన్ని సంవత్సరాలుగా మధ్యాహ్నం భోజనం వంట చేసే కార్మికులకు నెల నెల బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ అన్నారు. గురువారం చీదేళ్ల, గాజులమల్కాపురం,ధర్మపురం, నూర్జంపేట గ్రామాలలో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు మూడు వేల



రూపాయలు వేతనం ఇస్తామని నేటి వరకు అమలు కాకపోవటంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అప్పులు తెచ్చి ముందుగా పెట్టుబడి పెట్టి అప్పులకు గురవుతున్నారు నేటి ప్రభుత్వం తక్షణమే స్పందించి కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గుడ్డుకు అదనంగా బడ్జెట్ కేటాయించాలి అవసరమైన వంటగ్యాస్ సబ్సిడీకి ఇవ్వాలి వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి వారికి ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇవ్వాలి.వంట షెడ్యూలు వంట పాత్రలు తదితర మౌలిక వసతులు కల్పించాలని కాటన్ బట్టలు యూనిఫామ్ ఇవ్వాలి సామాజిక భద్రత కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం నాయకురాలు సరస్వతి. రంగమ్మ. గోవిందమ్మ. ధనమ్మ. నాగమ్మ .వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

పెన్ పహాడ్ మండలం మార్చి 14(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గురువారం ఘనంగా స్వపరి పాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఎంఎస్ సరళ కుమారి మాట్లాడుతూ స్వపరిపాలన దినోత్సవం జరుపుకోవడం వలన విద్యార్థులలో మాన సిక ఆనందం కలిగి సృజనాత్మకతను పెంపొందు తారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు ఎం కిరణ్ సింగ్, పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు, విజయ్, గ్రేసీ, ఉదయశ్రీ, హుస్సేన్, ఏడుకొండలు, సైదులు, సత్యం తదితరులు పాల్గొన్నారు.



# చిరుధాన్యాలు సంపూర్ణ ఆరోగ్యానికి మేలు

నాంపల్లి,మార్చి,14(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని కేతేపల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో గురువారం ఐసీడీఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో పోషణ పక్షాడ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలు సంపూర్ణ ఆరోగ్యానికి నిత్యజీవితంలో వాడుకోవా లన్నారు. చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు కలిగిస్తాయని తెలిపారు. చిరుధాన్యాలలో ఐరన్, ఫైబర్, పోషకాలు ఎక్కువ కలిగి ఉంటాయని అవగాహన కల్పించారు. చంటి పిల్లల పోషణ పద్ధతులు పుట్టిన వెంటనే గంటలోపు ముర్రుపాలు పట్టాలని, ఆరు నెలలు వరకు కేవలం తల్లిపాలు పట్టాలన్నారు.ఆరు నెలలు దాటిన తర్వాత అనుబంధ ఆహారం మొదలు పెట్టాలని,రెండు సంవత్సరాల పిల్లల వరకు తల్లిపాలు కొనసాగించాలని, అవగాహన కల్పించారు. అనంతరం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలు, చిన్నపిల్లల తల్లుల చేత ప్రతిజ్ఞ చూపెట్టారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ జయమ్మ, గర్భవతులు,తల్లులు, పిల్లలు,స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.




# పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ బహుకరణ

అనంతగిరి మార్చి 14(ప్రజా జ్యోతి) : పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు కొల్లు రామ తులసి ఉచిత పరీక్ష సామాగ్రిలను బహుకరణ చేయడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి అన్నారు. గొండ్రియాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు గురువారం వీడ్కోలు సమావేశం లో మాట్లాడారు. విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు అలరించాయి . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,కొల్లు రామ తులసి, సుకన్య శ్రీనివాసరావు, గఫార్, ఏడుకొండలు, కనకారావు తదితరులు పాల్గొన్నారు.





# పట్టపగలే వెలుగుతున్న సెంట్రల్ లైటింగ్

**మల్లెపల్లి మెయిన్ రోడ్డుపై పగలు వెలుగుతున్న లైటింగ్ వ్యవస్థ...**

**పట్టించుకోని అధికారులు**

కొండ మల్లేపల్లి మార్చి 14 ప్రజా జ్యోతి: కొండ మల్లేపల్లి పట్టణంలో నాగార్జున సాగర్ హైవే పైన ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ పట్టపగలే వెలుగుతున్న పట్టించుకునే వారే లేరు. సెంట్రల్ లైటింగ్ పర్యవేక్షణ కరువై అధికారుల నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతున్నాయి. దీంతో విలువైన విద్యుత్ వృధా అవుతుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీటి నిర్వహణలో ఉన్న సమస్యలను విద్యుత్ సిబ్బంది పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. హైవే పైన ఉన్న సెంట్రల్ లైటింగ్ నిరంతరం వెలుగుతూనే ఉండడం వల్ల పగలు రాత్రి తేడా లేకుండా వెలుగు తుండంతో వందలాది యూనిట్ల విద్యుత్ వృధా అవుతుంది. ప్రభుత్వం నిరంతరం విద్యుత్‌ను అందించడానికి వేల కోట్ల వెచ్చిస్తున్నా విద్యుత్‌ను ఆదా చేయాల్సిన సంబంధిత అధికారుల నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారని స్థానిక ప్రజలు అంటున్నారు.

# మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు హర్షించదగిన విషయం

**కోట్ల జగదీశ్ పటేల్**



కొండ మల్లేపల్లి మార్చి 14 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల కేంద్రంలో మున్నూరు కాపు నియోజకవర్గం కో-ఆర్డినేటర్ కోట్ల జగదీశ్ పటేల్ తెలంగాణ రాష్ట్రంలో 16 కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తూ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని అన్నారు.16 కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ,ఇందిరమ్మ స్ఫూర్తితో రాష్ట్రంలో పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్నారన్నారు.16 కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం ద్వారా ఆయా కులాల వారందరికీ చేయూత దొరుకుతుందన్నారు.కుల మత భేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సమ ప్రాధాన్యం దక్కాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 16 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ సమాజం స్వాగతిస్తుం దన్నారు.కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన మంత్రులకు మరియు దేవరకొండ నియోజకవర్గం శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ కి నియోజకవర్గంలోని మున్నూరు కాపు నాయకులు పెద్దిశెట్టి సుధాకర్,సమడం జయరాం, పన్నాల శ్రీనివాస్, కలారి శ్రీకాంత్, గోపర్ల శ్రీనివాస్, లోకసాని నరేందర్, వసంత్ కుమార్, మధు కుమార్, యుగంధర్, నంద్యాల వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు.



# హస్తం గూటికి చేరుకున్న జడ్పీటీసి కుటుంబం

**కాంగ్రెస్ పార్టీలో చేరిన కొండ మల్లేపల్లి మండల జడ్పీటీసీ పసునూరి సరస్వతమ్మ**





కొండ మల్లేపల్లి మార్చి 14 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ జడ్పీటీసీ సభ్యులు పసునూరి సరస్వతమ్మ మరియు వారి తనయులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పసునూరి వెంకటేశ్వర్ రెడ్డి,పసునూరి యుగేందర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్లు,ఎంపిటిసిలు వార్డ్ సభ్యులు,ముఖ్య కార్యకర్తలు,ముఖ్య అనుచరులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీనీ వీడి హైదరాబాద్ లోని మాజీ సీఎల్పి నేత కుందూరు జానారెడ్డి నివాసంలో వారి తనయుడు రఘువీర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్,పిసిసి సభ్యులు దూదిపాల వేణుదర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ ఎమ్.ఏ సిరాజ్ ఖాన్,కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.అంతేకాకుండా మరో రెండు లేదా మూడు రోజుల్లో భారీగా మిగిలిన అనుచరులు పార్టీలోకి రావడం జరుగుతుంది అని తెలిపారు.వారి వెంట ఎలిమినేటి సాయి, తోటపల్లి కృష్ణ, గుమ్మడవెల్లి జనార్ధన్,మాద్గుల యాదగిరి,వస్కుల కాశయ్య,వస్కుల శ్రీనివాస్,అందుగుల వెంకటేష్,బొడ్డుపల్లి శంకర్,సంగెపు మురళి,శ్రీనివాస్, శంకర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు....

## విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

**ఎమ్ఈఓ సలీమ్ షరీఫ్**



నడిగూడెం,మార్చి 14, ప్రజా జ్యోతి: విద్యార్థుల క్రమ శిక్షణ తో చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మండల విద్యాశాఖ అధికారి సలీమ్ షరీఫ్ అన్నారు. మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామాపురం లో పదవ తరగతి విద్యార్థులకు వేడుక్కోలు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అధితి గా హాజరైన ఎమ్ఈ ఓ మాట్లాడుతూ..పాఠశాల దశలోనే విద్యార్థులు ఒక లక్ష్యాని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యం దిశగా అడుగులు వేయాలని అన్నారు. ఈ నెల లో జరగనున్న పదవ తరగతి పరీక్షలలో పాఠశాల విద్యార్థుల నూరు శాతం ఫలితాలు సాధించి పాఠశాల కు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని సూచించారు. అనంతరం త్రిపురవరం గ్రామానికి చెందిన రంగాచార్యులు జ్ఞాపకార్థం పదవ తరగతి విద్యార్థుల కు ఆయన కుమారులు శ్రీనివాస్, నాగేందర్ లు అందించిన పరీక్షా సామాగ్రి ని అందించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాద్యాయుడు రామదాసు, ఉపాధ్యాయు లు శారద,నాగలక్ష్మి, సునీత కుమారి,శ్రీ నివాసరావు, చిన్నప్ప కరివిరాల హెచ్.ఎమ్. బ్రహ్మనందం పాల్గొన్నారు.

## డిఎస్సి ఉచిత రెసిడెన్షియల్, శిక్షణ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

నల్లగొండ మార్చి 14(ప్రజాజ్యోతి): డి ఎస్ సి పరీక్షల కు సిద్దమవుతున్న ఎస్సి అభ్యర్థులకు నల్లగొండ లో ఎస్సి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో రెండు నెలల పాటు ఉచిత వసతి తో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని నల్లగొండ జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్ తెలిపారు. నల్లగొండ మరియు యాదాద్రి - భువనగిరి జిల్లాలకు సంబంధించి 100 మంది అభ్యర్థులను టి.టి.సి లేదా బి ఇడి తో పాటు టెట్ లో అర్హత సాధించిన వారికి మెరిట్ ఆధారంగా 100 మందిని ఎంపిక చేసి వారికి రెండు నెలల పాటు ఉచిత వసతి తో పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. నల్గొండ మరియు యాదాద్రి-భువనగిరి జిల్లాలకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని, శిక్షణ ఏప్రిల్ 3 ,2024 నుంచి మొదలై జూన్ 02, 2024 న ముగుస్తుందని తెలిపారు. కాబట్టి అర్హులైన, ఆసక్తి కలిగిన అభ్యర్థులు, ఈ నెల 26 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోగలరు. వెబ్సైట్ నందు అప్లై చేసుకోవాల్సిందిగా కోరారు. ఇతర వివరాల కొరకు సంప్రదించు నంబర్స్ 8465035932, 9603167257 9010895239 లకు సంప్రదించాలని కోరారు.

## ఆబ్కారీ ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన గౌడ జనహక్కుల పోరటసమితి జిల్లా అధ్యక్షులు కరింగుల శ్రీనివాస్ గౌడ్



మోతె మార్చి14( ప్రజాజ్యోతి ) సూర్యాపేట జిల్లా ఎక్సైజ్ శాఖ సుపెర్నడెంట్ ని గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్ జిల్లా అధ్యక్షులు కారింగుల శ్రీనివాస్ గౌడ్ , మర్యాదపూర్వ కంగా కలిశారు. అనంతరం వృత్తినే నమ్ముకొని జీవిస్తున్న గౌడుల అభ్యున్నతి కోసం జిల్లా అబ్కారీ శాఖ తరుపున కృషి చేయాలని విన్నవించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ అధ్యక్షురాలు చనగాని అంజమ్మ గౌడ్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు చిత్తలూరి నారాయణ గౌడ్, అధికార ప్రతినిధి చౌవుగొని వెంకటేశ్వర్లు గౌడ్ , తాడూరి సైదులు గౌడ్, సతీష్ గౌడ్ లు, ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అన్నదాన సత్రంకు రూ.మూడు లక్షలు విరాళం

**సత్రం పనులు చేపడుతున్న కుంభం చరణ్ రెడ్డి**

**యువతకు క్రికెట్, వాలీబాల్ క్రీడా సామాగ్రి పంపిణీ**



నాంపల్లి,మార్చి,14(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని శ్రీ వేణుగోపాలస్వామి జై పెద్దమ్మ తల్లి దేవాలయం ప్రాంగణంలో అన్నదాన సత్రం కొరకు బీఆర్ఎస్ నాంపల్లి మండల నాయకులు, మాజీ వార్డు సభ్యులు కుంభం చరణ్ రెడ్డి రూ.3లక్షలు విరాళం అందించారు. అలాగే కొబ్బరికాయ కొట్టిన గురువారం అన్నదానం సత్రం పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమనంతరం యువతకు క్రికెట్, వాలీబాల్ సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుని ప్రాంగణంలో భక్తులకు అన్నదాన సత్రం కల్పించడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా క్రీడల వలన మానసిక ప్రశాంతత పెంపొందిస్తుందని, యువత క్రీడారంగంలో రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బెల్లి సత్తయ్య, గంజి సంజీవ, గౌరీ కిరణ్, మంగలి బిక్షం ,నాంపల్లి బిక్షం, జాల కృష్ణయ్య,జాల కిరణ్, కేశవులు, నాగరాజు, నాంపల్లి లక్ష్మీపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీడ్కోలు సమావేశం

**విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ.....**

**అక్షర ఫౌండేషన్ సేవలు ఆనందనీయం.....**

**హెచ్ఎం లక్ష్మీ నరసింహ చారి...**



మోతె మార్చి 14( ప్రజాజ్యోతి ): మండల పరిధిలోని నామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పదవ తరగతి విద్యార్థుల ఘనంగా వీడ్కోలు ( ఫేర్వెల్ డే )సమావేశం నిర్వహించి అనంతరం సుధాకర్ పీవీసి ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పంపిణి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం లక్ష్మి నారాయణ చారి మాట్లాడుతూ... సామాజిక సేవ కార్యక్రమాలకు అక్షరా ఫౌండేషన్ ముందుంటుందని కొనియాడారు, అక్షర ఫౌండేషన్ సేవలు ఆనంద నియమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కుష్ఠు వ్యాధి లక్షణాలు ఉన్నవారు అధైర్య పడవద్దు...డాక్టర్ లక్ష్మీ ప్రసన్న



అనంతగిరి మార్చి 14(ప్రజా జ్యోతి) : కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్నవారు ఆధైర్య పడకుండా గ్రామాలలో ఇంటికి వచ్చే ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని డాక్టర్ లక్ష్మీ ప్రసన్న అన్నారు.

ఈ నెల 24 వరకు నిర్వహించే (ఎల్ సిడిసి)కుష్ఠు కేసుల అనుమానిత నిర్ధారణ కార్యక్రమని విజయవంతం చేయాలని ఆరోగ్య సిబ్బందిని కోరారు. ప్రతి ఇంటింటికీ ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు వెళ్ళి స్పర్శ లేని రాగి రంగు మచ్చలను గుర్తించాలన్నారు. ఏ వ్యక్తికైనా కుష్టు వ్యాధి నిర్ధారణ అయినట్లయితే వారికి యం. డి. టి. చికిత్స ద్వారా వైద్యం అందిస్తే కుష్ఠు వ్యాధి పూర్తిగా నయం అవుతుందని అన్నారు. కుష్టు వ్యాధి ఉన్న వ్యక్తులు మొహమాటంతో వ్యాధిని బయట పెట్టకపోవడం, సరియైన చికిత్స అందకపోయినా అంగవైకల్యం ఏర్పడుతుందని తెలిపారు. కుష్టు వ్యాధి సోకినవారు సక్రమంగా వైద్య చికిత్స తీసుకున్నట్లయితే సాధారణ స్థితికి వస్తారని అన్నారు. ముందుగానే మచ్చలు గుర్తించి మందులు క్రమం తప్పకుండా వాడాలని సూచించారు. అన్ని గ్రామాలలో కుష్టు వ్యాధి పై ఆరోగ్య కార్యకర్తలు అవగాహన పెంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖానా డాక్టర్లు హరనాథ్,ప్రసన్న ,అరోగ్య సిబ్బంది కళావతి, సురేంద్ర, విజయ్ ,కృష్ణమూర్తి, శ్రీదేవి,విజయ, మహేశ్వరి,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులను వేధింపులకు గురి చేస్తున్న యువకులు

**తప్పుదారి పడుతున్న యువత**

**కళాశాలలు, పాఠశాలల వద్ద ప్రత్యేక నిఘా**

నాంపల్లి,మార్చి,14(ప్రజా జ్యోతి):మండల కేంద్రంలోని కళాశాలు, పాఠశాలల వద్ద కొందరు యువకులు విద్యార్థులపై వేధింపులకు పాల్పడుతూ సమాజానికి ఇబ్బందికర వాతావరణం సృష్టిస్తున్నారు. ఇట్టి విషయం జిల్లా ఎస్పీ దీప్తి చందనా దృష్టికి వెళ్లడంతో వెంటనే స్పందించి కళాశాలలు, పాఠశాలల వద్ద పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని పోలీసులకు ఆదేశించారు. దీంతో నాంపల్లి పోలీసులు కళాశాల పాఠశాల వద్ద స్థానిక ఎస్సై బి. ఆలచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. విద్యార్థులకు పలు సూచనలు సూచించారు. సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ కళాశాలలు, పాఠశాలల వద్ద ఎక్కడైనా విద్యార్థులను యువకులు ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. యువత మత్తు, గంజాయికి అలవాటు పడి భవిష్యత్తును ఆగం చేసుకుంటున్నారని తెలిపారు.అనంతరం పలు విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు పంపిస్తున్న వేళలో కొందరి యువకులు విద్యార్థులను ఇబ్బంది పెట్టడం మంచిది కాదని అలాంటివారిని కఠినంగా శిక్షించాలని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు కళాశాలలు పాఠశాలకు వెళ్లాలంటే భయపడుతున్నారని తెలిపారు. పరీక్షలకు ఇంట్రెస్ట్ గా చదవలేక పోతున్నారని అన్నారు. యువకులు మత్తు, గంజాయికి అలవాటు పడి వారి జీవితాలను నాశనం చేసుకోవడం కాకుండా, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం ఒక ప్యాషన్ లాగా మారిందని మండిపడ్డారు.



# కుల సంఘాలను గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి

నాగారం, మార్చి 14, ప్రజా జ్యోతి: రాష్ట్రంలో అన్ని కులాల వారికి కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం హర్షనీయమని ఫణిగిరి గ్రామ కాంగ్రెస్ నాయకులు గోడిశాల అనిల్ అన్నారు .గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాలను గుర్తించి కార్పొరేషన్లను ఏర్పాటు చేసిందని ఆయన అన్నారు .ఎన్నికల్లో ఇచ్చిన అరు గ్యారంటిలలో ఇప్పటివరకు ఐదు గ్యారంటీలను అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందని ఆయన అన్నారు. ఎన్నికలో ఈచ్చిన ఆరు గ్యారెంటీలో ఇప్పటివరకు ఐదు గ్యారంటీలు అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని ఆయన తెలిపారు. గత ఎన్నికల సోనియా గాంధీ ప్రకటించిన



ఆరు గ్యారెంటీలో ఐదు అమలు చేసి ఆరవ గ్యారెంటీ కూడా అమలు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పావులు కదుపుతున్నారని అని తెలిపారు. తమ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వమని ఆయన తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉన్నాడని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పాలన లో ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని అని తెలిపారు అనతికాలంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల అభిమానాన్ని చూడ గో రారని పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని స్థానాలు కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని ఆయన అన్నారు.

## ఘనంగా పదో తరగతి విద్యార్థులు వీడ్కోలు పార్టీ

**చిలుకూరు జిల్లా పరిషత్ పాఠశాలలో డాన్సులు చేస్తున్న విద్యార్థులు**



చిలుకూరు : మార్చి 14 (ప్రజాజ్యోతి): చిలుకూరు జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు పార్టీని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన డ్యాన్సులు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్‌గా బెన్షాలోం

భువనగిరి,మార్చ్ 14 (ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ గా నియమితులైన పి.బెన్ షాలోం గురువారం నాడు జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే ని వారి చాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు, ప్రజలకు,ఎటువంటి సమస్యలు ఉన్న వెంటనే పరిష్కారం చేస్తానని,ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలకు అందె విధంగా కృషి చేస్తానని అన్నారు.



## రోస్ బర్డ్స్ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



చౌటుప్పల్ మార్చి 14 ( ప్రజా జ్యోతి ) చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం లోని రోస్ బర్డ్స్ పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. విద్యార్థులు అధికారులు, ప్రజాప్రతినిధులు గా వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కరెస్పాండెంట్ బేగం జానీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో ప్రాముఖ్య వ్యక్తులగా ఎండీ షాకీర్,సీఎం గా ఎం. రాకేష్,విద్యాశాఖ మంత్రిగా డి. దిక్షిత్,ఎమ్మెల్యే తన్వి, కలెక్టర్ జాయింట్ కలెక్టర్ గా ఆర్.రమ్య,డి. లోహిత్, డీఈవోగా బి. ప్రీతి, డిప్యూటీ డీఈవోగా ఐశ్వర్య, ఎంఈఓ గా ఎం. ఇందు విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ బేగం జానీ,ఉపాధ్యాయులు రాజు,వెంకటేశ్వర్లు, నార్మధ, నాజ్మా, శిరీష, గౌరీ ప్రియా, సరిత, క్రాంతి, శైలజ, జాన్సీ, మమత పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలి
### ఆసరా స్వచ్ఛంధ సేవ సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ



నార్కట్ పల్లి మార్చి 14( ప్రజా జ్యోతి) : పదోతరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలకు ప్రణాళిక బద్దంగా చదవాలని ఆసరా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ సూచించారు. గురువారం నార్కట్పల్లి మండల కేంద్రంలోని నెమ్మాని గ్రామం జెడ్పి ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు ఆసరా సంస్థ ఆధ్వర్యంలో భవిష్యత్తు ప్రణాళిక పుస్తకాలను పంపిణీ చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవ తరగతి తర్వాత పలు కోర్సులు వాటితో భవిష్యత్తుపై అవగాహన పెంచేలా పుస్తకాన్ని రూపొందించి విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బి.శ్రీనివాస్ రావు, మరియు బుర్రి ఎల్లేష్, వెంకన్న,లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



చౌటుప్పల్ మార్చి 14 ( ప్రజా జ్యోతి ) ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు జనసేన పార్టీ ఆవిర్భవించిందని జనసేన పార్టీ చౌటుప్పల్ మండల అధ్యక్షుడు పర్నె శివ రెడ్డి అన్నారు. గురువారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారం లో కేక్ కట్ చేసి జనసేన పార్టీ 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.అంతరం పవన్ కళ్యాణ్ మనోగతం పుస్తకం ను పర్నె శివారెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ చేస్తున్న యుద్ధం ఆయన కోసం కాదు రానున్న తరాల భవిష్యత్తు కోసం అన్నారు.రానున్న ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జనసేన టిడిపి భాజపా కూటమి అధికారంలోకి రావటం ఖాయం అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో కూటమి గెలుపు కొరకై చౌటుప్పల్ నుంచి 25 మంది జనసైనికులతో కూడిన బృందం నెల రోజులపాటు ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు పర్నే శివారెడ్డి,ప్రశాంత్, కల్లెట్ల రాజు,మర్ల శ్రీశైలం,రాజీవ్, జశ్వంత్ రెడ్డి , శ్రీకాంత్ రెడ్డి,బంగారు అంజి, కృష్ణారెడ్డి,శివ రెడ్డి,సుల్తాన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సహకారంతో త్రాగు నీటి బోరు ఏర్పాటు

**సురుగు రాజమ్మ**

చౌటుప్పల్ మార్చి 14 (ప్రజాజ్యోతి): మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా తాగునీటి సమస్య తీర్చడంమే లక్ష్యంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పనిచేస్తున్నారని ఎంపీటీసీ సురుగు రాజమ్మ అన్నారు. గురువారం దేవలమ్మ నాగారంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న బోర్వెల్ పనులను కొబ్బరికాయ కొట్టి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సురుగు రాజమ్మ మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న తాగు నీటి సమస్య ను ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లానన్నారు. ఎమ్మెల్యే తక్షణమే స్పందించి బోరు మంజూరు చేశారని పేర్కొన్నారు. మంచినీటి సమస్య తీర్చడానికి సహకరించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి, బోరు ఏర్పాటు కు ప్రోత్సహించిన జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ తాడూరు వెంకట్ రెడ్డి లకు గ్రామ ప్రజల తరఫున ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురుగు శ్రీనివాస్ గౌడ్, జక్క సుధాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మోహన్, బొమ్మ మైసయ్య, సురుగు మల్లేష్ గౌడ్, రాసాల జంగయ్య, ఆదిమూలం శ్రీనివాస్, పందుల నాగేష్, వెంకట్ రామ్ రెడ్డి,చీమర్ల లింగస్వామి, వడ్డేపల్లి బుచ్చయ్య, కారోబార్ చింతకింది రమేష్ గట్టు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## చిర్ర గూడూరు గ్రామంలో స్వపరిపాలన దినోత్సవం

**విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠ్యాంశాలు బోధించారు**



అడ్డగూడూరు మార్చి 14 ప్రజా జ్యోతి న్యూస్ : అడ్డగూడూరు మండలం చిర్ర గూడూరు గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు జిల్లా కలెక్టర్ గా మధుశ్రీ, జిల్లా విద్యాధికారి గా హర్షిత, మండల విద్యాధికారి గా మహేష్, మండల నోడల్ ఆఫీసర్ గా పూజ, పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులుగా గాయత్రి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా ఆరాధ్య ఉపాధ్యాయులుగా హర్షిత్ కుమార్, వైష్ణవి, శ్రీనిక, పవన్ ,%జ్ఞా% గా శాన్వి వివిధ పాత్రలు పోషించడం జరిగింది పాఠశాల ప్రధానోపాధ్యాయులు దర్శనాల సప్న , %జ్ఞా% పాశం రేఖ పాఠశాల యజమాన్య కమిటీ మాజీచైర్మన్ బంధనాదం ఆంథోనీ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## కోదండ రామస్వామి ఆలయ పునర్ ప్రతిష్ట కు విరాళం

కోదాడ టౌన్ మార్చి 14 ( ప్రజా జ్యోతి): కోదండ రామస్వామి ఆలయ పునర్ ప్రతిష్టకు కోదాడ మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ పెరిక యాదగిరి రూ 56,516 లు ఆలయ కమిటీ వారికి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దాతను ఆలయ కమిటీ చైర్మన్ నాగుబండి రంగా అభినందించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహకారం అందించడం ద్వారా ఆయుర్ ఆరోగ్యాలు, సంపదలు కలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో భవాని నగర్ విరాళాల సేకరణ కమిటీ సభ్యులు సేకు రమేష్, నరసింహారావు దాత పెరిక యాదగిరి విజయలక్ష్మి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## రంజాన్ మాసంలో రుచికరమైన హలీం




కోదాడ టౌన్ మార్చి 14 ( ప్రజా జ్యోతి): రంజాన్ పండుగ సందర్భంగా జోరుగా హలీం స్టాల్స్ ను అబ్దుల్ మాలిక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. గురువారం పట్టణంలోని స్వాగత్ టీ స్టాల్ సమీపంలో, జీవి మాల్ ప్రక్కన, బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన హలీం స్టాల్స్ ను ప్రారంభించి మాట్లాడారు. రంజాన్ మాసంలో పట్టణ ప్రజలకు రుచికరమైన అందించడమే ధ్యేయంగా ఈ స్టాల్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. చికెన్ ప్లేట్ రూ 100, మటన్ 140 రూపాయలతో అందిస్తున్నట్లు తెలిపారు. ఉచితంగా డోర్ డెలివరీ సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఇమ్రాన్, మహమూద్, ఉస్మాన్, సీతారామరాజు గోపి ,ఆరిఫ్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు

## రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం పాల్పడితే కఠిన చర్యలు తప్పవు ఎస్సై రామాంజనేయులు

**30 క్వింటాల పిడిఎస్ బియ్యం పట్టివేత**

మఠంపల్లి మార్చి 14 ప్రజా జ్యోతి: సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో గురువారం తెల్లవారుజామున సుమారు 04.45 గంటల సమయంలో ఏపీ 39 యూజీ 9836 నెంబర్ గల ట్రాలీ వాహనం నందు గుండ్లపల్లి గ్రామానికి చెందిన దవనం పద్మ భర్త శ్రీనివాస్ అను ఆమె 60 బస్తాలు అంటే సుమారు 30 క్వింటాలు రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తుండగా మఠంపల్లి ఎస్సై రామాంజనేయులు వారి సిబ్బంది పట్టుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.అక్రమ రేషన్ బియ్యం నేరస్థురాలు దవనం పద్మం మరియు డ్రైవర్ పరారీలో ఉన్నారు అని అన్నారు.



# సర్కార్ విద్యార్థులు స్ఫూర్తిదాయక విజయాలు సాధించాలి

**ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

**బిఎల్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా పరీక్ష సామాగ్రి పంపిణీ**

మిర్యాలగూడ, మార్చి 14, (ప్రజాజ్యోతి): ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సాధించే విజయాలు అందరికీ స్ఫూర్తిదాయకం కావాలని మిర్యాలగూడ ఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్)అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల లో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక రకాల చర్యలు చేపట్టిందన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించి అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. తన సేవా కార్యక్రమాలకు, రాజకీయ ఎదుగుదలకు ప్రభుత్వ పాఠశాల గ్రౌండ్ నుండి శ్రీకారం చుట్టానని అన్నారు. ఎన్నో ఎళ్లుగా అనుబంధం ఉందన్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాల డబ్బులోపేతానికి ప్రభుత్వ నిధులే కాకుండా నేను నా మిర్యాలగూడ పేరిట తన సొంత నిధులతో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు.పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థుల కు శుభాభినందనలు తెలిపారు. వార్షికోత్సవ వేడుకల సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులకు బిఎల్ఆర్ ఫౌండేషన్ తరపున పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, సామాగ్రి ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ధర్మానాయక్, మంగ్యా నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్ రవి నాయక్, నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.






## కొత్తగూడెంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్

**విద్య, ఉపాధి,యువతపై సర్వే, శ్రమదానం**




మిర్యాలగూడ, మార్చి 14, (ప్రజాజ్యోతి): మిర్యాలగూడ పట్టణం లోని కెయన్ఆయం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ టు ఆధ్వర్యంలో కొత్తగూడెం గ్రామంలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా మూడవ రోజు గురువారం ఎన్ఎస్ఎస్ శ్రమదానం చేయడంతో పాటు, వాలంటీర్లు గ్రామ ప్రజల గృహములకు వెళ్లి వివిధ అంశాలపై సర్వే చేయడం జరిగినది.ఈ సర్వేలో భాగంగా 15-29 సంవత్సరాలలోపు అధికారిక విద్య, సాధారణ ఉపాధిలో లేని యువతపై సర్వే నిర్వహించారు.వివిధ అంశాలపై సమగ్ర సర్వే నిర్వహించారు. వీధులలో కంపచెట్లను తొలగించి, రోడ్లకు ఇరువైపులా పరిశుభ్రం చేశారు. మురికి కాలువలను శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జె నరేందర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ



సంస్థాన్ నారాయణపురం, మార్చి 14, (ప్రజాజ్యోతి) : జిల్లా వ్యవసాయ అధికారి కే అనురాధ గురువారం వాయిల్లపల్లి, జన గాం గ్రామాలలో ఎండిపోతున్న వరి పంటలను పరిశీలించారు. భూగర్భ జలాలు తగ్గడంతో బోర్లు ఎండిపోతున్నాయని రైతులు వాపోయారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతు వేదికలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట వ్యవసాయ విస్తరణ అధికారులు నవీన్, అరుణ, మాజీ సర్పంచ్ సోమ తదితరులు పాల్గొన్నారు.

## బీపీ షుగర్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి**

**బీపీ షుగర్ అదుపు తప్పితే ప్రమాదమే**



మునగల మార్చి 14 (ప్రజా జ్యోతి): అధిక రక్తపోటు , మధుమేహం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఆసుపత్రులలో నిర్వహించు ఉచిత రక్త పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి కోరారు. గురువారం నాడు మునగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలో సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ జీవనశైలి వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని , క్రమం తప్పకుండా ప్రతి ఒక్కరూ మందులు వాడాలని సూచించారు. ప్రతిరోజు కనీసం అరగంట వ్యాయామం చేయాలని, మానసిక ఒత్తిడికి దూరంగా ఉండాలని అత్యవసరమైతే ఉచిత సలహాల కొరకు 14416 నెంబర్కు ఫోన్ చేయాలని కోరారు. ఉప్పును ఆహారంలో మోతాదు మించి వాడకూడదని, ఆరోగ్య కార్యకర్తలు బిపి షుగర్ వ్యాధిగ్రస్తుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి వారికి క్రమం తప్పకుండా బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించాలని ఆరోగ్య కార్యకర్తలను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల రక్త మూత్ర మల పరీక్షలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీందర్, స్టాఫ్ నర్స్ లు, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిరు ధాన్యాలతో విలువధారిత ఉత్పత్తులు తయారు చేసుకోవచ్చు

**గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఎన్. సుగంది**

గరిడేపల్లి మార్చి 14(ప్రజా జ్యోతి): చిరు ధాన్యాలతో విలువధారిత ఉత్పత్తులు తయారు చేసుకోవచ్చునని గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఎన్. సుగంది అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో గల కృషి విజ్ఞాన కేంద్రాన్ని స్వామి వివేకానంద రూరల్ డెవలప్మెంట్ సొసైటీ , నాబార్డ్ ద్వారా బాషా నాయక్ తండా మహిళలు సందర్శించారు.ఈ సందర్భంగా గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఎన్. సుగంధి మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ చిరుధాన్యాల యొక్క ప్రాముఖ్యతను వాటి ఉపయోగాలను తెలియజేసి, వాటితో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ విధానం లో చిరుధాన్యాలు అయిన రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు మొదలైన వాటితో చేసుకొదగు బేకరి బిస్కెట్స్, రాగి లడ్డు, జొన్న మురుకులు పై మహిళలకు ప్రాక్టికల్ సెషన్ నిర్వహించినట్టు తెలిపారు. కే వి కే ఇంఛార్జి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డి. నరేష్ మాట్లాడుతూ మహిళలు బేకరి ఉత్పత్తులను తయారు చేసుకుని మార్కెటింగ్ చేసుకోవడం ద్వారా ఉపాధి కల్గించుకోవచ్చని, అంతేకాకుండా మహిళకు ఇంటి దగ్గరే ఉండి వివిధ కార్యక్రమాలు ఐన పెరటి కూరగాయల పెంపకం, పెరటి కోళ్లు పెంపకం, నర్సరీ మొక్కల పెంపకం మొదలైన వాటి ద్వారా స్వయం ఉపాది పొంద వచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలు చిరుధాన్యాలతో బేకరి ప్రొడక్ట్స్ అయిన జొన్న బిస్కెట్స్ ,రాగి లడ్డు, జొన్న మూరుకులు తయారు చేయడం నేర్చుకోవడం జరిగిందని తెలియజేశారు.



# ఢిల్లీలో గల్లీలో లేని బిఆర్ఎస్‌కు ఓటు వేస్తే వృధా

**బూతుకు 400 ఓట్లు వస్తే 400 ఎంపీ సీట్లు ఖాయం**
**తెలంగాణలో 17 ఎంపీ సీట్లు బిజెపి గెలవబోతున్నాం**
**భువనగిరిలో ఓట్లన్నీ బిజెపికే రావాలి**
**విలేకరులతో భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్**



సంస్థాన్ నారాయణపురం, మార్చి 14, (ప్రజాజ్యోతి) : ఢిల్లీలో గల్లీలో లేని బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే ఆ ఓటు వృధాగా పోతుందని భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ విమర్శించారు. గత పదేళ్లుగా ఆకాశానికి నిచ్చెన వేసినట్లుగా కెసిఆర్ వ్యవహరించాడని ఎద్దేవా చేశారు. గురువారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బూర నర్సయ్య గౌడ్ విలేకరులతో మాట్లాడారు. మునుగోడు నియోజకవర్గంలో కుర్చీ వేసుకుని ప్రాజెక్టులు నిర్మిస్తాన్నన్న కేసీఆర్ ఏనాడూ వాటిని పట్టించుకోలేదన్నారు. బిజెపిని గెలిపిస్తే అద్భుతమైన పర్యావరణం, రామాలయం ,శివాలయం వంటి ఎన్నో కట్టడాలను కలిగిన రాచకొండ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామన్నారు. లక్ష కోట్లు ఖర్చుపెట్టిన రాచకొండ వంటి పర్యావరణాన్ని తేలేరని అన్నారు. భువనగిరి కోటకు ఇటీవలనే కేంద్ర ప్రభుత్వం నుంచి 60 కోట్ల రూపాయలు మంజూరు చేసిందన్నారు. అలాగే రాచకొండ కు నిధులను రప్పిస్తానని హామీ ఇచ్చారు. ప్రతి బూతు నుంచి 400 ఓట్లు బిజెపికి వస్తే పార్లమెంటులో 400 సీట్లు సాధించడం ఖాయమన్నారు. మోడీని మరోసారి ప్రధానమంత్రిగా చేయడానికి ప్రతి ఒక్కరు కష్టపడాలని బిజెపి కార్యకర్తలకు సూచించారు. అలాగే తెలంగాణలో 17 పార్లమెంటు స్థానాలను బిజెపి గెలవబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భువనగిరి పార్లమెంటు నుంచి ఒక్క ఓటు కూడా ఇతర పార్టీలకు రాకూడదన్నారు. దీనితో నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో అప్పుడే విఫలం చెందిందన్నారు. మరో ఆరు నెలల్లో రాష్ట్రం మరింత ఆర్థిక ఇబ్బందుల్లో కోరుకుపోతుందని విమర్శించారు. కాంగ్రెస్ పరిస్థితి హామీలు ఎక్కువ నిధులు తక్కువ అన్నట్లుగా మారిందని ఏదేవా చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి మండల కమిటీ అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూదల బిక్షం గౌడ్, రాష్ట్ర నాయకులు దోనూరు వీరారెడ్డి, దాసరి మల్లేశం, వనం ధనంజయ, ఏరెడ్ల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, ఓ బి సి మోర్చా నాయకులు జక్కలి రాజు యాదవ్, తంగేళ్ల సత్తయ్య, నాయకులు వంగరి రఘు, భాస్కర నరసింహ, జక్కర్తి బిక్షం, కుకుడాల మహేందర్‌రెడ్డి, వీరమల్ల జంగయ్య, బద్దం యాదయ్య, బండమీది కిరణ్, బద్దం గిరి, గొల్లూరి యాదగిరి, ఎలిజాల శ్రీను, ఏనుగు బుచ్చిరెడ్డి ,గూడూరు మంజునాథరెడ్డి, శ్రీను, రాములు ,మహేష్, నవీన్, గణేష్ ,చక్రి తదితరులు పాల్గొన్నారు.

# ధరణి దరఖాస్తుల పరిష్కారాన్ని ప్రభుత్వం ఈనెల 17 వరకు పొడగింపు

**జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన**



నల్లగొండ మార్చి 14(ప్రజాజ్యోతి): పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారాన్ని ప్రభుత్వం ఈనెల 17 వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకుగాను మండలాల వారిగా షెడ్యూల్ రూపొందించి రెవెన్యూ అధికారులకు ఇవ్వటం జరిగిందని, ధరణి వెబ్సైట్లో ఇదివరకే పెండింగ్లో ఉన్న అన్ని దరఖాస్తుల పై విచారణ నిర్వహించి పరిష్కారం చేయనున్నట్లు ఆమె వెల్లడించారు. ధరణి దరఖాస్తులపై విచారణ జరుగుతున్న సందర్భంగా ధరణి వెబ్సైట్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తుదారులందరూ సంబంధిత మండల తహసీల్దార్లను సంప్రదించాలని ఆమెతెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా మండలాల వారిగా ధరణి దరఖాస్తులపై పరిష్కారానికై రూపొందించిన షెడ్యూల్ను విడుదల చేశారు.

# అధిక వడ్డీలు గుంజుతూ... వేధిస్తే, లైసెన్స్ లేకుండా ఫైనాన్స్ వ్యాపారం చేస్తే కఠిన చర్యలు తప్పవు

**డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు**



మిర్యాలగూడ, మార్చి 14,( ప్రజా జ్యోతి ): నిబంధనలకు విరుద్ధంగా అధిక వడ్డీలు వసూలు చేస్తూ వేధించే వారిపై,లైసెన్స్ లేకుండా ఫైనాన్స్ వ్యాపారం చేస్తూ , అధిక వడ్డీలు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు చేపడతామంటూ మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు హెచ్చరించారు. గురువారం స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ లో రికార్డులను పరిశీలించిన అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ కొంతమంది ఇళ్లు, భూములు తాకట్టు పెట్టుకుని, పవర్ అఫ్ పట్టా, జిపిఎ(జనరల్ పవర్ అఫ్ అటార్నీ) చేయించుకుని అమ్మేసుకుంటున్నారని ఆయన అన్నారు. ఇలాంటివి 3, 4 సంఘటనలు తన దృష్టికి వచ్చాయన్నారు. తెల్ల కాగితాలపై రాయించుకునిఅధిక వడ్డీకి అప్పులు ఇస్తున్నారని ఆయన అన్నారు. అప్పుల కోసం ఆస్తులు, భూతనఖా, తాకట్టు, జిపిఎలు చేయవద్దని సూచించారు.లైసెన్స్ ఉన్న వారితోనే చట్ట ప్రకారం 5శాతం వడ్డీపై అప్పు తీసుకోవాలని కోరారు. ఎవరైనా అధిక వడ్డీ కోసం వేధిస్తే నేరుగా తనకు ఫిర్యాదు చేయాలని కోరారు. వారిపై చట్ట ప్రకారం చర్యలు చేపడతామన్నారు. మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన దొంగతనాలపై సిఐ, ఎస్ఐ, ముగ్గురు కానిస్టేబుళ్ళు బృందంగా ఏర్పడి దొంగలను పట్టుకోవడానికి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. త్వరలో దొంగలను పట్టుకుంటామని దొంగతనాల నివారణకు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. రూరల్ పోలీస్ స్టేషన్లో రికార్డులు, నేరాల అదుపు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. ఆయన వెంట రూరల్ సిఐ కె. వీరబాబు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ జి. సుధాకర్, రూరల్ ఎస్ఐ కె.నరేష్ లున్నారు.

# విద్యార్థిలకు భవిష్యత్తు ప్రణాళిక పుస్తకాల పంపిణీ



సంస్థాన్ నారాయణపురం, మార్చి 14, (ప్రజాజ్యోతి) : విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని స్వేర్స్ క్లబ్ అధ్యక్షుడు సిలివేరు సైదులు అన్నారు. గురువారం బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలలో విద్యార్థినులకు భవిష్యత్తు ప్రణాళిక అందించే పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల సభ్యులు రాపర్తి సందీప్, దుర్గం నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**400 మంది ఆటో డ్రైవర్లకు భీమ సహకారం చేసిన దక్షిత ఫౌండేషన్**



హుజూర్ నగర్ మార్చి14(ప్రజా జ్యోతి): ఆటో కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం హుజూర్ నగర్ కోదాడ కు చెందిన 400 మంది ఆటో కార్మికులకు దక్షిత ఫౌండేషన్ సహకారంతో అందించిన ప్రమాద బీమా పత్రాలను స్పీకర్ గడ్డం ప్రసాద్ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో కార్మికులకు ప్రమాదం జరిగినప్పుడు ప్రమాద బీమా కింద 15 లక్షల రూపాయలు అందజేయడం జరుగుతుందని వాహనాన్ని నడుపుతూ డ్రైవర్ కు ప్రమాదం జరిగితే ప్రమాద బీమా కింద రెండు లక్షల రూపాయలు లభిస్తుందని అదేవిధంగా ఆటోలో ప్రమాదం జరిగినప్పుడు ఆటోలో ఉన్న ప్రతి ఒక్కరికి బీమా వర్తిస్తుందని అన్నారు. బీమా చేయించుకోవడం వలన ప్రమాదాలు సంభవించినప్పుడు ఆర్థిక సాయం అందుతుందని తద్వారా కుటుంబాలకు సహకారంగా ఉంటుందని అన్నారు. ఆటో కార్మికులందరికీ ఇన్సూరెన్స్ సదుపాయం అందించిన దక్షిత ఫౌండేషన్ అధినేత సుధాకర్ ని కార్మికులు ఇన్సూరెన్స్ చేయించుకునేందుకు ప్రోత్సహించిన జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డేను మంత్రుల అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్లేట్స్ పెన్నులు ప్యాడ్స్ పంపిణీ

**టియుటిఎఫ్ రాష్ట్ర సహ ఉపాధ్యాయ అధ్యక్షులు లచ్చుమల్ల వెంకన్న**



పెన్ పహాడ్ మండలం మార్చి14(ప్రజా జ్యోతి): పెన్పహాడ్ మండల పరిధిలోని చీదేళ్ల గ్రామ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లో జాతీయ మహనీయుల ఫోటోలు, జ్యామెట్రీ బాక్స్ లు,పెన్నులు, అల్పాహారం మధ్యాహ్న భోజనం చేయుటకు ప్లేట్లు .ప్రభుత్వ ఉపాధ్యాయులు %ఙఖఖీ% రాష్ట్ర సహ ఉపాధ్యాయ సహ అధ్యక్షులు లచ్చి మల్ల వెంకన్న విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులసమక్షంలో పాఠశా లకు ఫ్యాన్లను బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులలో ఉత్తీర్ణులైన వారిలో మొదటి , రెండవ,మూడవ బహుమతులను అందజేస్తానని అన్నారు. కార్యక్రమం అనంతరం వెంకన్నను ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాన ఉపాధ్యాయురాలు సంధ్యారాణి, వారి స్టాఫ్ జమాలుద్దీన్, రవి,వెంకన్న, గ్రామస్తులు రాంబాబు, పందుల నాగరాజు గౌడ్, గొబ్బి రమేష్, పోతురాజు నరేందర్,చింత సైదులు,బుసి గోవర్దన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో రైతు మృతి

పెన్ పహాడ్ మండలం మార్చి14(ప్రజా జ్యోతి): విద్యుత్ ఘాతంతో రైతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నారాయణగూడెం గ్రామానికి చెందిన రైతు నారాయణ లింగారెడ్డి(55) వ్యవసాయ పనుల నిమిత్తం తమ పొలం వద్ద గల ట్రాన్సార్ం వద్దకు వెళ్లగా విద్యుత్ వైర్ తగిలి కరెంటు షాక్ తో అక్కడికక్కడే మృతిచెందాడు .

# ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిశీలనకు టీములు, షెడ్యూల్ సిద్ధం

**తహసిల్దార్ హరిబాబు**

మిర్యాలగూడ, మార్చి 13, (ప్రజాజ్యోతి): గతంలో ధరణిలో దరఖాస్తు చేసుకొని ఆన్లైన్ కాకుండా ఇబ్బంది పడుతున్న రైతుల సమస్యలు తీర్చేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మిర్యాలగూడ మండలంలో షెడ్యూలు టీంలు సిద్ధమైనట్లు తహసిల్దార్ హరిబాబు బుధవారం తెలిపారు. మొదటి టీంలో తాహసిల్దార్ హరిబాబు, ఆర్ఐ శ్యాంసుందర్, జూనియర్ అసిస్టెంట్ తిరుమలేష్ ఉంటారని 14 ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు గూడూరు గ్రామంలో పెండింగ్లో ఉన్న 43 దరఖాస్తు లను పరిశీలిస్తారని, మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయం త్రం ఐదు గంటల వరకు వెంకటాద్రిపాలెం గ్రామంలోని 42 పెండింగ్ దరఖాస్తులను పరిశీలిస్తారని తెలిపారు. 15ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు చింతపల్లి గ్రామంలోని 61 పెండింగ్ దరఖాస్తులను పరిశీలిస్తారన్నారు. 16 ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు తుంగ పహాడ్ గ్రామంలోని 96 దరఖాస్తులను పరిశీలిస్తారన్నారు. 17 ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మిర్యాలగూడ లోని 124 పెండింగ్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని తెలిపారు. మరో టీం లో నాయబ్ తాహసిల్దార్ రఘు, ఆర్ఐ సత్యనారాయణ, రికార్డ్ అసిస్టెంట్ సిహెచ్ వెంకటేశ్వర్లు ఉంటారని 15న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు యాద్గార్ పల్లి గ్రామంలోని 39 దరఖాస్తులను పరిశీలిస్తారని, 16న నందిపాడు గ్రామంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు 94 దరఖాస్తుల పరిశీలిస్తారని, 17న ఆలగడప గ్రామంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు 94 దరఖాస్తులను పరిశీలిస్తారని తెలిపారు. ఆయా గ్రామాలలో క్షేత్రస్థాయిలో జరిగే ఈ పరిశీలనకు దరఖాస్తు దారులుతప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

## ఈసీ విద్యాసాగర్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

సంస్థాన్ నారాయణపురం, మార్చి 14, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ఈసీ విద్యాసాగర్ పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఎంపీగా సూరజ్, ఎమ్మెల్యేగా ఎస్



సౌమ్యానాథ్, కలెక్టర్ గా సిరివెన్నెల, జడ్పీ చైర్మన్ గా చందు, డీఈవోగా సరస్వతి, ఎంపీడీవో గా ఉజ్వల, ఎమ్మార్వో గా ప్రణయ్, ప్రధానోపాధ్యాయులుగా నిహారిక, దీక్ష లు వ్యవహరించారు. ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థులు తమ ప్రతిభను ఘనపరిచారు. ఉత్తమ ప్రతిమను కనబరిచిన వారికి బహుమతులను పాఠశాల కరస్పాండెంట్ కట్ల భాస్కరాచారి, ఉపాధ్యాయులు అందజేశారు.

## చైన్ స్నాచింగ్ దుండగుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**నాంపల్లి ఎస్సై బి.లచ్చిరెడ్డి**



నాంపల్లి,మార్చి,14(ప్రజా జ్యోతి): చైన్ స్నాచింగ్ కు పాల్పడుతున్న దుండగుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నాంపల్లి ఎస్సై బి. లచ్చిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో మీడియాతో మాట్లాడారు. చింతపల్లి మండల పరిధిలోని వ్యవసాయ క్షేత్రంలో ఒంటరిగా ఉన్న మహిళ వద్ద నుండి చైన్ స్నాచింగ్ చేసి బంగారాన్ని దొంగిలించుకు పోయా రనీ అన్నారు. నాంపల్లి మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ, విలువైన ఆభరణాలు ధరించినప్పుడు ఒంటరిగా బయటికి, ప్రయాణాలకు వెళ్లకూడదన్నారు. అదేవిధంగా ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించిన యెడల పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

# మత్స్య సొసైటీ ఎన్నికల నామినేషన్లలో గందరగోళం

**నారాయణపురం గ్రామపంచాయతీ వద్ద గుమ్మిగూడిన గ్రామస్తులు**

చిలుకూరు : మార్చి 14 (ప్రజాజ్యోతి) : చిలుకూరు మండల పరిధిలోని నారాయణపురం ఊర చెరువు మత్స్య పారిశ్రామిక సహకార సంఘ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో నామినేషన్ల పర్వం ప్రారంభమైంది. దీంతో గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించేందుకు ఎన్నికల అధికారిగా అంజయ్య వచ్చారు. దీంతో చెరువుకు సంబంధించి మొదటి నుండి అన్ని కులాల వారికి కలిపి 239 మందికి సభ్యత్వాలు ఉన్నాయని, ప్రస్తుతం కేవలం 65 మందికే సభ్యత్వాలు ఉన్నాయని మిగిలిన వాటిని అక్రమంగా ఉద్దేశపూర్వకంగా తొలగించారని సభ్యత్వాల



వ్యవహారం తేలేవరకు ఎన్నికలను నిలిపివేయాలని పలువురు గ్రామస్తులు డిమాండ్ చేశారు. కొద్దిసేపు అధికారి గ్రామస్తులు మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. చెరువు సంఘం ఎన్నికలు నిర్వహించేందుకు వీలులేదని అనడంతో ఎన్నికల అధికారి అక్కడ నుండి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేవలం 65 మందికే సభ్యత్వాలు ఉంచారని మిగిలిన వాటిని తొలగించడం అన్యాయమని చెరువు మత్స్య సొసైటీలో ప్రారంభం నుండి గ్రామంలోని అన్ని కులాలతోపాటు చిలుకూరు, పాలే అన్నారం, నారాయణపురం గ్రామాలకు చెందిన వారికి సభ్యత్వాలు ఉన్నాయని ప్రస్తుతం కొంతమంది వ్యక్తులు అందరి సభ్యత్వాలు తొలగించి కొంతమంది ఉంచారని మండిపడ్డారు. సభ్యత్వలో అర్హత కలిగిన వారికి అందరికి వచ్చిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. అప్పటివరకు ఎన్నికలు నిర్వహించవద్దని అన్నారు. గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొనడంతో ఎన్నికల అధికారి అంజయ్య చిలుకూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు

# ఇరుకు రోడ్డుతో ప్రజల ఇబ్బందులు

**:-ఎదురెదురుగా వాహనాలు వస్తే అంతే సంగతి.**

**:-రోడ్డును వెడల్పు చేయాలని ప్రజల విజ్ఞప్తులులి**



మునగాల మార్చి 14 (ప్రజా జ్యోతి): మునగాల మండలం, బరకత్ గూడెం హైవే రోడ్డు వెంట బరకత్ గూడెం నుండి రాయిని గూడెం మీదుగా మిర్యాలగూడ, హుజూర్నగర్ వెళ్లే మార్గం. మునగాల , చిలుకూరు, గరిడేపల్లి, మూడు మండలాల గ్రామాలు కలుపుతూ వెళ్లే రోడ్డు ప్రజల నిత్యం ప్రయాణాలు చేస్తూ ఉంటారు. ఎన్ హెచ్ 65 ఆనుకొని ఉన్న ఈ రోడ్డు ప్రజలు అనేక వాహనాల మీద ప్రయాణం చేస్తూ అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బరాకత్ గూడెం నుండి ఊరి బయట వరకు ఈ రోడ్డు చాలా ఇరుకుగాను ప్రమాదకరంగానూ ఉన్నది. ఎదురుగా వాహనాలు వస్తే దాటుకొని వెళ్లలేని పరిస్థితి ఉన్నది. ఎదురుగా వాహనాలు వచ్చినప్పుడు ఎవరో ఒకరు వెనుకకు వెళ్లాలి. అదే సమయంలో చిన్న చిన్న వాహనాలు వస్తే ఎటు తొలగలేని పరిస్థితి ఉన్నది. వ్యవసాయ పనులప్పుడు,ధాన్యం చేతికొచ్చినప్పుడు ఆ రైతుల బాధ వర్ణనాతీతం. ట్రాఫిక్ జామ్ అయితే ఒక అర్ధగంటో,గంటలోనూ క్లియర్ చేసుకొని వెళ్తారు. కానీ రైతులు దాన్యం లోడ్ వేసుకొని వెళ్లే పరిస్థితిలో కనీసం కొద్ది రోడ్డు దాటి వెళ్ళడానికి సుమారుగా మూడు గంటల పైగా సమయం పడుతుంది. ఈ రోడ్డుపైన నిత్యం బైకులు,ఆటోలు, రైతుల యొక్క ట్రాక్టర్లు భారీ వాహనాలు వెళ్తూ ఉంటాయి. ఆ రోడ్ల వెంట ఇండ్లు ఉన్న ప్రజలకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా ఈ యొక్క పరిస్థితి నుండి బయటపడేయాలని, ఈ రోడ్డుని వెడల్పు చేసి ప్రజలకు మంచి సౌకర్యం కల్పించాలని మూడు మండలాల ప్రజలు కోరుతున్నారు.

మునగాల మండల పరిధిలోని బరాకతి గూడెం నుండి రాయను గూడెం మీదుగా హుజూర్నగర్, మిర్యాలగూడ వెళ్లే వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు అనేక ఇబ్బందులు జరుగుతున్నాయి దానివల్ల బరాకతిగూడెం గ్రామంలోని ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు, కావున అధికారులు వెంటనే స్పందించి ఈ రోడ్డును వెడల్పు చేయాలని మనవి.

**గంధం పాపారావు,బరాకతి గూడెం**



## ఈ నెల 16నజరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**ఐదో అదనపు జిల్లా జడ్జి వేణు**

మిర్యాలగూడ,మార్చి 14, (ప్రజాజ్యోతి ): దేశవ్యాప్త జాతీయ లోక్ ఆదాలత్ లో భాగంగా మిర్యాలగూడ కోర్టు సముదాయంలో ఈ నెల 16న లోక్ అదాలత్ నిర్వహించనున్నట్టు న్యాయ అధికార సేవా సంస్థ చైర్మన్, ఐదో అదనపు జిల్లా జడ్జి జి. వేణు ఒక ప్రకటనలో తెలిపారు. అదనపు జిల్లా కోర్టులో తాను, అదాలత్ సభ్యలు మొదాల మల్లేష్, బానోతు జ్యోతి, సబ్ కోర్టులో అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న నల్లగొండ న్యాయ అధికార సేవ సంస్థ కార్యదర్శి, ఇంచార్జి సీనియర్ సివిల్ జడ్జి బి.దీప్తి, సభ్యలు ఎస్ఆర్కె ప్రభాకర్, జయిని సుష్మిత, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.స్వర్ణలత, సభ్యలు కుమార్ రెడ్డి, డి. మట్టయ్య, ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి బివిఎస్ఎన్. సుమాబాల, సభ్యలు కె. రామకృష్ణ, కె. శ్రీనివాస్, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎన్.అపూర్వ రవళి, సభ్యలు కొంక వెంకన్న, ఎ.గంగాభవానిలు ఆయా కోర్టుల్లో నిర్వహిస్తారని తెలిపారు. సివిల్, క్రిమినల్, మోటార్ వెహికిల్ యాక్ట్, బ్యాంకుల తదితర పెండింగ్ కేసులు పరిష్కరించునున్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నాంపల్లిలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం**

**రైతులకు కిసాన్ సమ్మనిధి రూ.6వేలు**

**భారత్ ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ**

**పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం**

**భువనగిరి బీజేపి పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్**

నాంపల్లి,మార్చి,14(ప్రజా జ్యోతి): బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో కాలం చెల్లిందనీ, కాంగ్రెస్ పార్టీ నాలుగు వందల తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిందనీ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో బీజేపి మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ హాజరైనారు. పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో కాలం చెల్లిందని, కేసీఆర్ కుటుంబం మాత్రమే బంగారు కుటుంబం అయ్యిందన్నారు. కాంగ్రెస్ పార్టీ 400 హామీలతో తప్పుడు వాగ్ధనాలతో అధికారంలోకి వచ్చిందన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.



**కాంగ్రెస్ ప్రభుత్వానికి పలు ప్రశ్నలు**

డిసెంబర్ 9 తేదీన చేస్తాను అన్నా 2లక్షల రుణమాఫీ ఏమైంది...? -రైతు బందు ఊరికి 50 మందికి వేశారు అదీ కూడా (రెండు మూడూ ఎకరాల లోపు) కౌల్ రైతుల పరిస్థితి ఎంటి....? -కూలీలకు వేస్తాను అన్నా పైసలు ఏవీ...? -200 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఏమైంది...? -గృహ లక్ష్మి పథకం.... (18 సం,ల పైన ఉన్న ప్రతీ మహిళలకు రూ.2500 ) ఎటూపాయె...?

అందుకే చెపుతున్న మన కుటుంబానికి , మన ఊరికి ,మన రాష్ట్రానికి, దేశా భవిష్యత్తును ప్రగతి పథంలోకి తీసుకువెళ్తాన్న నరేంద్ర మోడీ జీ, కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలు చెప్పుకుంటూ పోతే చేంతాడు అంతా లిస్ట్ ఉందని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు -రైతులు పండించిన ప్రతి గింజను నరేంద్ర మోడీ గవర్నమెంట్ కొంటుంది -రైతులకు కిసాన్ సమ్మనిధి ద్వారా రూ.6 వేలు ఇస్తున్నాడు. -ఉచిత రేషన్ బియ్యం అందిచుస్తున్నడు. -ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు 5 కోట్ల ఇండ్లు అందించారు. -కరోనా కష్టకాలంలో 220 కోట్ల టీకాలు ఫ్రీగా ఇచ్చి మన ప్రాణాలు కాపాడాడు -జాతీయ రహదారులు -బుల్లెట్ ట్రైన్స్ -భారత దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీసుకొచ్చిన ఘనుడు -మన గ్రామ పంచాయతీ నిధులు,ఉచిత రేషన్,మిషన్ ఇంద్ర ధనుస్సు, స్వచ్ఛభారత్ మొదలైనటువంటి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని కాబట్టి బీజేపీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారూ..

# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేయాలి

**తక్షణమే పనులను గుర్తించి ప్రతి మండలానికి ఒక ఇంజనీరింగ్ ఏజెన్సీ గుర్తించాలి పాఠశాలల్లో అత్యవసర పనులను చేపట్టి జూన్ 10 నాటికి పనులు పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమారి జిల్లా కలెక్టర్ లకు ఆదేశం**



నల్లగొండ మార్చి 14(ప్రజాజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో అత్యవసర పనులను చేపట్టి జూన్ 10 నాటికి పనులు పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. పాఠశాలల్లో అత్యవసర పనులు, పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ కుట్టించడం వంటి అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులు, సంక్షేమ శాఖల అధికారులతో హైదరాబాద్ నుండి ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా గుర్తించిన అత్యవసర పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా తరగతి గదుల్లో చిన్న చిన్న మరమ్మతులు, విద్యుత్తు పనులు, వాల్ టైల్స్, బాలికల టాయిలెట్లు, మంచినీటి కుళాయిలు, ఫ్లోరింగ్ టైల్స్, తలుపులు, కిటికీలు వంటివి చేపట్టి జూన్ 10 లోపు వీటన్నిటిని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీటన్నింటిని గ్రామ మండల, జిల్లా మహిళా సమాఖ్యల ద్వారా చేయించాలని తెలిపారు. తక్షణమే పనులను గుర్తించి ప్రతి మండలానికి ఒక ఇంజనీరింగ్ ఏజెన్సీ గుర్తించాలన్నారు. పాఠశాలల్లో అత్యవసర పనుల నిమిత్తం ముందుగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేయాలని, పనులను గుర్తించి స్వయం సహాయక మహిళా సంఘాలకు పనులు అప్పగించాలని, వెంటనే పనులకు పరిపాలన అనుమతులు ఇవ్వాలని, సూక్ష్మస్థాయిలో ప్రణాళిక రూపొందించాలని, పట్టణ స్థాయిలో పట్టణ మురికివాడల ఫెడరేషన్లకు పనులు ఇవ్వాలని, పనులు నాణ్యతగా ఉండాలని తెలిపారు. పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ కుట్టించే బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకె నిర్ణయించిం దని, అందువల్ల స్వయం సహాయక సంఘాలలో మహిళా టైలర్ లను గుర్తించాలని వారి సామర్థ్యం ఆధారంగా పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ లుకుట్టే బాధ్యతను అప్పగించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ హరిచందన ఇంజనీరింగ్ అధికారులు సంక్షేమ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. తక్షణమే మండలాల వారిగా పనులను గుర్తించి ఆయా ఇంజనీరింగ్ శాఖలకు అప్పగించాలని, స్వయం సహాయక మహిళా సంఘాలు పనులు నిర్వహించే విధంగా ఇంజనీరింగ్ శాఖలు చూడాలన్నారు. అందరు సంక్షేమ శాఖల అధికారులు స్వయం సహాయక మహిళా సంఘాలలోని మహిళా టైలర్ జాబితాను రూపొందించి తక్షణమే అందించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మి, డిఆర్డిఓ నాగిరెడ్డి, డిఇఓ బిక్షపతి, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు, సంక్షేమ శాఖల అధికారులు హాజరయ్యారు.



# పాలకులం కాదు మేము సేవకులం

**ఎమ్మెల్యే వేముల**

చిట్యాల మార్చి 14(ప్రజాజ్యోతి): పాలించే పాలకులం కాదు మేము ప్రజలకు సేవ చేసే సేవకులమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల పట్టణంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నూతన చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ ని, డైరెక్టర్ లను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజల కృషి చేసి నకిరేకల్ నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలిపించారని అన్నారు. రాష్ట్రంలో ప్రజలకి మేలు జరిగే విధంగా ఒక నిర్దేశిత లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందని అన్నారు. మెగా డీఎస్సీ వేసాము, 2లక్షల ఉద్యోగ నోటిఫికేషన్ వేయడానికి కసరత్తు జరుగుతుందని తెలిపారు.ఎన్నికల్లో పనిచేసిన ప్రతి కార్యకర్తను కాపాడుకుంటామని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని తెలిపారు. దేవాదాయ శాఖ నిధులతో కనకదుర్గ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. నూతన పాలకవర్గం దేవాలయ అభివృద్ధి కోసం కృషి చేస్తూ ఆలయ ఔన్యత్వాన్ని కాపాడాలని కోరారు. అంతకుముందు దేవాదాయ శాఖ జిల్లా పరిశీలకురాలు వెంకటలక్ష్మి ఆలయ చైర్మన్ మరియు డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు లక్ష్మీ నరసింహ, జడల చినమల్లయ్య, కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, రేముడాల లింగస్వామి, బెల్లి సత్తయ్య, నార్మల్ మాజీ చైర్మన్ గంగుల కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, పిఎసిఎస్ మాజీ చైర్మన్ భీష్మారెడ్డి, చిట్యాల పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు మారగోని రమేష్ గౌడ్, నాయకులు నర్రా మోహన్ రెడ్డి, ఆవుల యాదయ్య, ఎద్దుల పూరి కృష్ణ, ఏర్పుల పరమేష్, యేళ్ళ మల్లేష్, జిట్ట చంద్రకాంత్, బట్టు ఐలేష్, బొబ్బలి రాంరెడ్డి, సిలివేరు శేఖర్, కొసనం అశోక్,మల్లెబోయిన మల్లేష్, రెముడాల మధు, సల్ల రాజు, కళ్లెం నరసింహ, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



పెన్ పహాడ్ మండలం మార్చి 14(ప్రజా జ్యోతి): పెన్ పహాడ్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి నకిరేకంటి రవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక దశలోనే ఉన్నతమైన లక్ష్యాలను నిర్ణయించుకొని వాటిని సాధించడానికి బాగా కృషిచేసి, కష్టపడి చదివి అటు తల్లిదండ్రులకు, ఇటు ఉపాధ్యాయులకు సమాజంలో మంచి పేరు తేవాలని కోరారు.ఇట్టి స్వపరిపాలన దినోత్సవం లో కలెక్టర్ గా చిన్నారులు హర్షిత, డి ఈ ఓ గా విష్ణు, మంత్రిగా జస్వంత్, ఎం ఈ ఓ గా వీరేందర్, హెచ్ఎం గా భవ్య అలరించారు. శ్రీ సంతోషిమాత బిన్నీ రైస్ మిల్ ఎండి వీరమల్ల సైదులు విద్యార్థులకు 1500 రూపాయల విలువైన బహుమతులు అందజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఈఓ నకిరే కంటి రవి, విద్యార్థులకు బహుమతులు అందజేసిన వీరమల్లు సైదులు ఇరువురికి ప్రధానోపాధ్యాయులు వీరేంద్ర కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీర భార్గవ, నిర్మల,పావని తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల చిరకాల స్వప్నం నెరవేరింది

**కృతజ్ఞతలు చెబుతూ రాజపేటలో పాలాభిషేకం.**



రాజాపేట, మార్చి 14 (ప్రజా జ్యోతి) ఆర్యవైశ్యుల చిరకాల స్వప్నం కార్పొరేషన్ ఏర్పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంతో సంతోషంగా ఉందని తెలుపుచూ గురువారం రాజపేట మండల కేంద్రంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. రాజపేటలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహము వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. మొదటగా జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పల సిద్ధి లింగం పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేశారు. మాసభ ఆర్యవైశ్య మహిళా విభాగం కోశాధికారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ అధికార ప్రతినిధి కల్వ సుజాత పట్టుదల, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కృషి వల్ల కార్పొరేషన్ ఏర్పాటు జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ అధికార ప్రతినిధి కల్వ సుజాతల ఫోటోలకు రాజపేట మండల ఆర్యవైశ్యులు పాలతో అభిషేకం చేశారు. కృతజ్ఞతలు చెప్పారు. కార్పొరేషన్ ఏర్పాటుతోపాటు ఆర్యవైశ్యుల సంక్షేమం, రాజకీయంగా ప్రత్యేక ప్రాధాన్యతలు అందిస్తూ పూర్తి ప్రోత్సాహం అందిస్తానని బీర్ల ఐలయ్య హామీ ఇవ్వడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. కల్వ సుజాత నాయకత్వంలో ఆర్యవైశ్య సంఘం ముందుకు సాగనుందని అన్నారు. రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్, ప్రధాన కార్యదర్శి ఉప్పల సిద్ధి లింగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, తాజా మాజీ ఉపసర్పంచ్ బెజగం రాజేశ్వర్, బిజ్జాల వెంకట్ లింగం, ఇమ్మడి శ్రీనివాసులు, మొలుగు సోమలింగం, నంగునూరు రాజేశ్వర్, గుండ్ల పెంటయ్య, అత్త వెల్లి శ్రీకాంత్, బుస్సా వెంకటేశం, పెద్ది సంతోష్ కుమార్, మార్త జగదీశ్వర్, ఇమ్మడి శ్రీనివాసులు, బెజగం నాగభూషణం, ఉప్పల శ్రీనివాసులు, గంగిశెట్టి రాజు, పుల్లూరు శ్రీనివాసులు, రాజంపేట మండల యువజన విభాగం అధ్యక్షులు నంగునూరు రాజు, నాళ్ల శేఖర్, బెజిగం శ్రీనివాసులు, బుడమ సత్యనారాయణ, నంగునూరు సోమయ్య, మొలుగు చంద్రం తదితరులు పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం పట్ల రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్, యువజన విభాగం నాయకులు బల్లయాదేశ్, నమిల కేదారి, ఆడేపు శ్రీశైలం, రాజపేట పట్టణ అధ్యక్షులు ఐరెని నవీన్ కుమార్ తదితరులు సంతోషం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యుల క్షేమం కోరుతూ వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తున్నది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు.



# నవకలశారాధనలతో మూడోరోజు సాగిన పూజలు

రాజాపేట, మార్చ్ 14 (ప్రజా జ్యోతి)రాజాపేట మండలం రేణిగుంట గ్రామ రెవెన్యూ పరిధిలో నిర్మించిన సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నూతన ఆలయ పూర్ణ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా గురువారం మూడో రోజు విశేష పూజలు జరిగాయి. సంకల్పం, విశ్వక్సేనారాధన, అభ్యాదయక పుణ్యాహవాచనం, ప్రతిష్టాధికార పరిషత్, సత్తా నవ కళాశారాధనలు, వాస్తు పూజ, అగ్ని ప్రతిష్టాపనలు, ప్రధాన ప్రాయశ్చిత్త హెూమములు, గోపూజ, లక్ష్మీ మోచనం, ప్రధాన హెూమములు, నవ కలశ అభ్యక్షుణ,సప్త కలశ స్థాపనం, పంచగ వ్యర్చన, పంచగా వ్యాధివాసం, ప్రధాన హెూమములు అర్చన తీర్థ ప్రసాద వితరణ సాయంత్రం సంకల్పం స్వస్తివాచకములు త్రిశూడా సకల స్మ ఆసాధన, సాయంకాలర్చన, ప్రధాన హెూమములు చతుర్వేద పారాయణం దిగ్దేవతా బలిప్రద, ఆశీర్వచనం తీర్థ ప్రసాద వినియోగాలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజల్లో ట్రస్ట్ సభ్యులు కుంభాల శోభా రాణి ఎల్లారెడ్డి, సూది రెడ్డి కళావతి నాగిరెడ్డి, కూర కళ్యాణి బద్రీనాథ్, వట్టం మంజుల రాఘవేంద్ర, సమ్మెట వెంకట రాజేశ్వరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. 15వ, తేదీ శుక్రవారం విశేష పూజల తో పాటు త్రిష కలశా రాధన, ఆవనాల అర్చన కార్యక్రమాలు ఉంటాయని ట్రస్ట్ సభ్యులు చెప్పారు. అధిక సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొవాలను కోరారు.



# జాల జకారియన్ స్కూల్‌లో వీడ్కోలు సమావేశం

రాజాపేట, మార్చి 14 (ప్రజా జ్యోతి): రాజపేట మండలంలోని జాల గ్రామంలోని సెయింట్ జకార్యస్ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పదోవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల కరస్పాండెంట్ బిషప్ జాన్ గొల్లపల్లి, డైరెక్టర్ తిమోతీ జాన్ గొల్లపల్లి లు హాజరు అయ్యారు. సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత 10 జి. పి. ఏ. సాధించేందుకు నిర్దేశిత ప్రణాళికలను అనుసరించాలని అన్నారు. పది ఫలితాలు విద్యార్థి భవితను దిశా నిర్దేశం చేస్తాయని విద్యార్థి సమగ్ర అభివృద్ధికి సూచికగా నిలుస్తాయని అన్నారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు సంయుక్తంగా మాట్లాడుతూ లక్ష్యం సాధించడానికి ఏకాగ్రత అవసరమని ఇష్టపడి చదివి పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్, పెన్స్ ,స్కేల్ బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు భగత్ సింగ్, యాకూబ్, బాలచందర్, శ్రీను, కృష్ణబాయి, ఉపేంద్ర, శ్రీనివాసులు రాధిక, సహని, కళ్యాణి, శైలజ, భాగ్యలత, అశోక్, విద్యార్థులు పాల్గొన్నారు



## ఘనంగా వీడ్కోలు సమావేశం

చిలుకూరు: మార్చి 14(ప్రజా జ్యోతి)సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామాపురం(%ఖ%) లో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయురాలు ఎన్జి శివకుమారి మాట్లాడుతూ విద్యార్థులు చిత్తశుద్ధితో, పట్టుదలతో, చదువుతూ క్రమశిక్షణతో మెలిగినప్పుడు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలని అధిరోహిస్తారని తెలిపారు అదేవిధంగా మీరు పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని తద్వారా మన పాఠశాలకు , గ్రామానికి, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు కు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టివైఎల్ఎన్ స్వామి, చందా రాములు, డి వెంకట్ రెడ్డి, కె వెంకన్న , జి పర్వతమ్మ, ఎస్ అరుంధతి, పి సునీత, ఎం శారద మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేద ఆర్యవైశ్యులు అండగా తెలంగాణ ప్రభుత్వం

**మండల ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ వారి ఆద్వర్యంలో కార్యక్రమం**

**40 సంవత్సరాల చరిత్ర తర్వాత ఆర్యవైశ్యులకు సముచిత స్థానం**

మునగాల మార్చి 14 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలోని వాసవి భవన్ లో మండల ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ వారి అధ్వర్యంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ను ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కి , శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి కి , మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్ రావు కి కృతజ్ఞతలు. గత కొన్ని సంవత్సరాలుగా ఆర్యవైశ్యుల పేదల పక్షాన నిరంతరం గొంతు వినిపించినాము .ఆర్యవైశ్యులకు సముచిత న్యాయం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల తెలంగాణలో ఉన్న నిరుపేదలకు ఆర్యవైశ్యులందరికి న్యాయం జరుగుతుంది. ఆర్యవైశ్యులకు అండగా తెలంగాణ ప్రభుత్వం నిలబడడం హర్షణీయం



అని మండల అర్యవైశ్యులు తెలిపారు , ఇట్టి కార్యక్రమంలో మునగాల మండల ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పోతుగంటి శ్రీనివాసరావు కాపర్తి మణికంఠ కుమార్ ,వంగవేటి గురుమూర్తిగారు జిల్లా ఆర్యవైశ్య పెద్దలు నల్లపాటి శ్రీనివాస్ కందిబండ సత్యనారాయణ,అర్వపల్లి శంకర్ పెనుగొండ దుర్గాప్రసాద్ ,నల్లపాటి నాగేశ్వరరావు ,వాసా శ్రీనివాసరావు నల్లపాటి పురుషోత్తం , చిల్లంచర్ల శ్రీనివాసరావు , చక్క కిషోర్ ,దేవరశెట్టి శీను ,గన్నారపు వెంకన్న ,మద్ది మల్లికార్జున్ ,సతీష్ మండల అర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు

# సొంత భవనం శంకుస్థాపన చేసేనా ?

**గ్రంథాలయం లేక నిరుద్యోగుల అవస్థలు**

**గ్రామ పంచాయతీలోనే గ్రంథాలయాన్ని కొనసాగిస్తున్న వైనం**

**చోద్యం చూస్తున్న అధికారులు**



మోతె మార్చి 14 ( ప్రజా జ్యోతి ): సొంత భవనం లేక కిరాయి భవనం దొరకక గ్రామ పంచాయతి కార్యాలయ భవనంలోనే గ్రంథాలయాన్ని కొన సాగిస్తున్న వైనం సూర్యాపేట జిల్లా మోతె మండల కేంద్రంలో జరుగుతుంది. వివరాల్లోకి వెళ్ళగా మండల కేంద్రంలో పాత పోలీస్ స్టేషన్ భవనం కాలిగా ఉండడం తో అందులోనే గ్రంథాలయాన్ని నిర్వహిస్తూన్నారు.కొంత కాలానికి ఆ భవనం పాత బిల్డింగ్ కావడంతో శిథిలావస్థకు వచ్చింది.ఇంతలోనే వర్షకాలం లో వర్షాల విపరీతంగా కురుస్తుండడంతో పేపర్లు,పుస్తకాలు తడుస్తుంటే గ్రామ సర్పంచ్, కార్యదర్శి సహకారం తో గత సంవత్సరం క్రిందట గ్రామ పంచాయతీ కార్యాలయంలో కి వచ్చి నెలలు గడిచింది.సర్పంచ్ పదవి కాలం ముగిసింది. ప్రత్యేక అధికారుల పాలన వచ్చింది. ఇంకా అందులోనే కొనసాగిస్తున్న నేపథ్యంలో మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల విద్యార్థులు, వ్యాపారవేత్తలు, విద్య వేత్తలు ,పోటీ పరీక్షలకు దూర ప్రాంతాలకు వెళ్లవలసిన పరిస్థితి వస్తుంది.కనీసం రోజు వారి దిన ప్రతికలు (న్యూ పేపర్), పుస్తకాలు చదవడానికి సౌకర్యం లేదు. దీనిని దృష్టిలో ఉంచుకొని ఇకనైనా మోతె మండల కేంద్రలో నూతన భవనన్ని నిర్మించి గ్రామస్తులకు, నిరుద్యోగులకు,సహకరించాలని గ్రంధాలయం చైర్మన్ తో సహా సంబందించిన అధికారులు తక్షణమే ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# బిజెపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

**బిఆరెస్ కు.. కాంగ్రెస్ జిరాక్స్ కాపీ**

**మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్**



చౌటుప్పల్, మార్చి14 ( ప్రజా జ్యోతి ) దేశ అభివృద్ధి కోసం బిజెపికి ఓటు వేయాలని భువనగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. గురువారం చౌటుప్పల్ మండలం అరెగూడెం గ్రామంలో బూర నర్సయ్య పర్యటించారు. అంతకు ముందు శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎడ్ల బండి పై ఎక్కి కార్యకర్తలతో కలిసి ర్యాలీగా వెళ్లి ప్రజా సమస్యలును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ మూడోసారి ప్రధానమంత్రి కాబోతున్నారని జ్యోస్యం చెప్పారు.బిజెపి కి 400 ఎంపీ సీట్లను కైవసం చేసుకుంటుందని పేర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థ 11వ ర్యాంక్ నుంచి 5ర్యాంక్ తీసుకొచ్చిన ఘనత మోడీది అన్నారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు మొలకత్ అయ్యాయని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీ జిరాక్స్ కాపీ గా మారిందని అన్నారు. ఢిల్లీలో మోడీ భువనగిరిలో బూర ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. భువనగిరి ఎంపీ సీట్లు బిజెపి కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.బీజేపీతోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందని తాను ఎంపీగా పని చేసిన రోజుల్లో నవరత్నాలు తీసుకువచ్చని చెప్పారు.తాను ఎంపీగా పనిచేసి తన ఆస్తులు ఖర్చుపెట్టి భువనగిరి పార్లమెంటు ఆస్తులు పెంచనని తెలిపారు. ఎన్నికల ముందు వచ్చిన నాయకుల హంగు ఆరు బాటలు చూసి మోసపోవద్దన్నారు. తనకు మరోసారి భువనగిరి ఎంపీగా గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమం లో దాసరి మల్లేశం, ఈరెడల్లా శ్రీనివాస్ రెడ్డి, కర్నాటి ధనుంజయ, దోనూరు వీరరెడ్డి,దుడేలా బిక్షం గౌడ్,రామనగోని శంకరయ్య, ఉడుగు వెంకటేష్ గౌడ్,ఏనుగు సుధాకర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, కంది లక్ష్మా రెడ్డి,చినుకని మల్లేష్, పోలోజు శ్రీధర్ బాబు, కాసుల వెంకటేష్, దాసోజీ బిక్షమా చారి, వనం ధనుంజయ, మునగల తిరపతి రెడ్డి, బోయ సంజీవ, బాతరాజు సత్యం, మునగాల మైపాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, జలా మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



భూదాన్ పోచంపల్లి, మార్చ్ 13 (ప్రజాజ్యోతి): ఆధ్యాత్మికతోనే మానసిక ప్రశాంతత ఉంటుందని ప్రతి ఒక్కరూ భక్తి భావము అలవర్చుకోవాలి అని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ బసవ లింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రోజున శతఘటాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు స్వామికి గంగాభిషేకం చేసి టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బసవ లింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశ్వర్లు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మర్రి నర్సింహారెడ్డి పట్టణ అధ్యక్షులు లవకుమార్ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శి బండారు ప్రకాష్ రెడ్డి ఆలయ చైర్మన్ ఏనుగు మైపాల్ రెడ్డి ధర్మకర్తలు వనం లక్ష్మణ్ కర్నాటి పురుషోత్తం సిద్ధగోని మహేష్ గౌడ్ మద్ది మధుసూదన్ రెడ్డి నోముల యాదిరెడ్డి మైసగొని మహేష్ గౌడ్ కొండమడుగు చంద్రయ్య కప్పల ప్రేమ్ కుమార్ జింకల స్వరూప ఒంటెద్దు యాదయ్య అర్వపల్లి శేఖర్ కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా ఓటర్లే లక్ష్యంగా కాంగ్రెస్ హామీలు

**పార్లమెంట్ ఎన్నికల వేళ ఏఐసీసీ 5 గ్యారంటీలు**

**ట్విటర్ లో పేర్కొన్న ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే**



నిడమనూరు, మార్చి 14(ప్రజాజ్యోతి): మహిళా ఓటర్లే లక్ష్యంగా కాంగ్రెస్ వరాల వర్షం కురిపిస్తోంది. ఇప్పటికే తెలంగాణలో 6,కర్ణాటకలో 5 గ్యారంటీ హామీలతో ఆయా రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. పార్లమెంట్ ఎన్నికల్లోనూ అదే వ్యూహాన్ని అనుసరిస్తోంది. కానీ ఇది వరకు ప్రకటించిన గ్యారంటీల్లో మహిళలు, రైతులు, యువత కోసం సంక్షేమ పథకాలను ప్రకటించిన కాంగ్రెస్ అధిష్టానం పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం మహిళా ఓటర్లను మాత్రమే ఆకర్శించేలా నారీ న్యాయ్ పేరిట ఐదుగ్యారంటీలు ప్రకటించడంపై రాజకీయ చర్చ మొదలైంది. ఈ మేరకు నారీన్యాయ్ పేరిట మహిళలకు ప్రకటించిన 5 గ్యారంటీలను ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ట్విటర్ లో పోస్ట్ చేశారు. ఇందులో కాంగ్రెస్ ఇస్తోన్న హామీలు ప్రకటనలు మాత్రమే కావనీ.. ఇచ్చిన హామీలను కచ్చి తంగా నెరవేరుస్తామని తెలిపారు. 1926 నుంచి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ వస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడే ఈ పోరాటంలో కాంగ్రెస్ కు ఆశీస్సులు అందించి.. పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఇటు అగ్రనేత రాహుల్ గాంధీ కూడా ఈ ఐదు గ్యారంటీలకు సంబం ధించిన వివరాలను తన సోషల్ మీడియా అకౌంట్లో పోస్ట్ చేశారు.

–ఐదు గ్యారంటీలివే..!

1. మహాలక్ష్మి పథకం కింద ప్రతి పేద కుటుంబంలోని ఒక మహిళకు ఏటా రూ.లక్షనగదు నేరుగా వారి ఖాతాలోకి జమ చేస్తారు.

2. ఆదీ ఆబాదీ పూరా హక్ పథకం కింద కేంద్ర ప్రభుత్వంలో చేపట్టే ఉద్యోగ ని యామకాల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కల్పిస్తారు.

3. శక్తి కా సమ్మాన్ పథకం కింద ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, మధ్యాహ్నభోజన పథకంలో విధులు ని ర్వర్తించే మహిళలకు నెలవారీ జీతం లో కేంద్రం ఇచ్చే వాటా రెట్టింపు చేస్తారు.

4. అధికార్ మైత్రీ పేరిట న్యాయపరమైన హక్కుల విషయంలో మహిళలను వి ద్యావంతులను చేసి, వారికి సాధికారత కల్పించేందుకు వీలుగా ప్రతి పంచాయ తీలో ఒక అధికార్ మైత్రీ నియామకం చేపట్టనున్నారు.

5. ఉద్యోగం చేసే మహిళల కోసం సావిత్రీబాయి పూలే హాస్టళ్లు రెట్టింపు చేసి.. ప్రతి జిల్లాలో కనీసం ఓ హాస్టల్ ఏర్పాటు చేస్తారు.